# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ గురువారం, 16 - అక్టోబర్ 2025 సంపుటి : 16 సంచిక : 77 పేజీలు 08 వెల : 6/-




## ధాన్యం కొనుగోళ్లకు

# 8,342 కేంద్రాలు

**దిగుబడిలో రాష్ట్రానిది ఆల్‌టైం రికార్డు**

**72 గంటల్లోపు రైతులకు చెల్లింపులు**

**మొత్తం ప్రక్రియ పర్యవేక్షణకు బృందాలు**

**సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్ : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో వానాకాలానికి సంబంధించి 80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల కోసం 8,342 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ఆయన వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రం ధాన్యం దిగుబడిలో ఆల్‌టైం రికార్డు సాధించిందని చెప్పారు. 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. రూ.23 వేల కోట్లతో కొనుగోళ్లు చేస్తున్నామనీ, రైతులకు కొనుగోలు ప్రక్రియ మొదలయ్యాక 48 గంటల నుంచి 72 గంటల్లోపు చెల్లింపులు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ మొత్తం ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా జిల్లా కేంద్రాల నుంచి కొనుగోలు కేంద్రాల వరకు పర్యవేక్షక బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తలెత్తే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలుగా టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 1800-425-00333/1967కు కాల్ చేయాలని రైతులకు సూచించారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇంత దిగుబడి రాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే అత్యధిక ఉత్పత్తి సాధ్యమైందని చెప్పారు. కేంద్రాల వద్ద రైతులకు అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం కూడా సరికొత్త రికార్డ్ అవుతుందని మంత్రి చెప్పారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కొనుగోళ్ల కోసం రూ.22 వేల నుంచి రూ.23 వేల కోట్లను వెచ్చించనున్నట్టు తెలిపారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సన్నాలు, 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకాలుంటాయని వెల్లడించారు. రాష్ట్రంలో 66.8 లక్షల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. మొత్తం 8,342 కొనుగోలు కేంద్రాలుండగా అందులో 4,259 కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా, 3,517 ఐకేపీ ద్వారా, 566 ఇతర సంస్థల ద్వారా ఉన్నాయని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఆయా జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల

మిగతా 8లో..

## నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి

# మాగంటి సునీత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ తొలి సెట్ నామినేషన్ వేశారు. షేక్ పేటలోని తహశీల్దార్ కార్యాలయం లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు పద్మారావు, రావుల శ్రీధర్‌రెడ్డి,

మిగతా 8లో..



## జాతీయ భద్రత పత్రాల లీక్..!

- అమెరి కాలో భారత సంతతి రక్షణ వ్యూహకర్త యాష్లీ టెల్లిస్ అరెస్ట్..!



8లో..

## రసవత్తరంగా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు



8లో..

- మొత్తం 32 నియోజకవర్గాల్లో (AIMIM) పోటీ

## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అంత ర్జాతీయ వేదికపై ఆయన కీలక ప్రస ంగం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో భాగంగా ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ లో జరిగే 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025' అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగిం చనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంపై ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు.తెలంగాణ

## కొండా సురేఖకు బిగ్ షాక్

- రాత్రికి రాత్రి ఉత్తర్వులు..!!
- ఎన్ సుమంత్ పై ప్రభుత్వం వేటు
- ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి..
- ఎద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ అట వీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు బిగ్ షాక్ తగి లింది. ఆమె వద్ద ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా పని చేస్తోన్న ఎన్ సుమంత్ పై ప్రభుత్వం వేటు వేసింది. విధుల నుంచి ఆయనను తొలగించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ప్రభుత్వం తెలిపింది. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొండా సురేఖ ఆదేశాల మేరకు 2023 డిసెంబర్ 17వ తేదీన తెలంగాణ కాలుష్య నియ ంత్రణ

మిగతా 8లో..

## తెలంగాణ కేడర్‌కు నలుగురు ఐపీఎస్‌లు

# కేటాయింపు




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ కేడర్‌కు నలుగురు ఐపీఎస్ అధికారులను కేంద్రం కేటాయించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన అయాషా ఫాతిమా, మహారాష్ట్రకు చెందిన మందారే సోహం సునీల్, రాజస్థాన్‌కు చెందిన మనీషా నెహ్రా, జారండ్‌కు చెందిన రాహుల్ కాంత్‌లను కేటాయించగా..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 16-10-2025


## "చేతులు శుభ్రపరచుకోకపోవడంతోనే అనారోగ్యాలు"




### డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ గణపురం వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

చేతులను సరైన పద్ధతిలో శుభ్రపరచుకోకపోవడంతోనే అనారోగ్యాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ గణపురం వెంకటేశ్వర్లు అన్నారు. అమ్రాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "గ్లోబల్ హ్యాండ్ వాష్ డే" సందర్భంగా విద్యార్థులకు జిల్లా వైద్య ఎడ్యుకేటర్ గణపురం వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ఆరోగ్య భద్రత, చేతులను శుభ్రం చేసుకోవడం,ఆహారపు అలవాట్లు,వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచంలో చాలామంది అనారోగ్యం బారిన పడడానికి చేతులను శుభ్రం చేసుకోకపోవడమే కారణమని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు ప్రతి రోజు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.సురేష్,సైన్స్ ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, నీరజ,వాణి,వసంత,హేమలత, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్ లో మిగిలిపోయిన ఖాళీ సీట్లను భర్తీ చేయాలి

### పిడిఎస్‌యు డిమాండ్, రిజిస్ట్రార్ కు వినతి




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ / డిచ్పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో బి.ఎడ్, ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎమ్ సంబంధించిన కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నసీర్ మాట్లాడుతూ.., తెలంగాణ యూనివర్సిటీలో బి.ఎడ్, ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎం. కోర్సులకు సంబంధించిన వాటిలో ఖాళీ సీట్లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లలేని పరిస్థితిలో చదవాలని అనుకుంటున్న విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశంగా ఉంటుందన్నారు. సీట్లను భర్తీ చేయడం వలన విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. యూనివర్సిటీలో వివిధ కోర్సులలో ఖాళీ సీట్లు నింపనట్లయితే ఆర్థిక భారం యూనివర్సిటీ మీద పడుతుందన్నారు. ఒకవేళ సీట్లను భర్తీ చేసినట్లయితే ఆర్థికంగా యూనివర్సిటీకి, అటు విద్యార్థులకు కూడా లాభదాయకమన్నారు. వెంటనే బి.ఎడ్, ఎల్.ఎల్.బి, ఎల్ఎల్ఎం కోర్సులకు సంబంధించిన ఖాళీ సీట్లను భర్తీ చేసి విద్యార్థులకు, యూనివర్సిటీకి న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వినోద్, వైష్ణవి, సృజన్, సుష్మా, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## "నివారణనే రక్షణ కంటే మేలు"

### ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, రొటేరియన్ ప్రొఫెసర్ డాక్టర్ జి. హరికృష్ణ




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిర్లక్ష్యం కారణంగా అస్వస్థతకు గురి కావడం కంటే ముందస్తుగా సంబంధించిన నివారణ చర్యలు తీసుకోవడమే ఉత్తమం అని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి. హరికృష్ణ సూచించారు. గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే (ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం) ను పురస్కరించుకొని స్థానిక మాణిక్ భవన్ పాఠశాలలో విద్యార్థుల కోసం పరిశుభ్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు శ్యాంసుందర్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు రోటరీ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ జి. హరికృష్ణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి రోజులలో ప్రతి ఒక మానవునికి పరిశుభ్రత చాలా అవసరమని ముఖ్యంగా చేతుల పరిశుభ్రతయే ప్రధాన రోగాలకు ప్రాథమిక నివారణ అని దానికి సంబంధించిన ఏడు రకాల చేతులు పరిశుభ్ర పరుచూ విధానాన్ని విపులీకరించి తెలుపుతూ నివారణ మానవుని రోగాలకు రక్షణ అని సూచించారు. ముఖ్యంగా దినచర్యలో భాగంగా గుర్తుంచుకోవలసిన విషయాన్ని తెలుపుతూ కోవిడ్ అనంతరం ప్రతి ఒక్కరికి అవగాహన అనేది పెరిగిందని దీనితో పాటు అంటువ్యాధులు, ఫ్లూ వ్యాధులు దరి చేరకుండా ఉండాలంటే చేతుల పరిశుభ్రతయే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గోవిందు జవహర్, కోశాధికారి జుగల్ జాజు, రాజ్ కుమార్ సుబేదార్, మాణిక్ భవన్ స్కూల్ అధ్యక్షుడు ఇంగు శివప్రసాద్, ధన్పాల్ శ్రీనివాస్, సతీష్ షాహ, డాక్టర్ స్వప్నిల్ గిరి, పాఠశాల కార్యవర్గ సభ్యులు, సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 18న జరిగే బంద్ కు సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మద్దతు

### బంద్ ను జయప్రదం చేయాలని నగర కమిటీ కార్యదర్శి సుధాకర్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్ కు మద్దతు తెలియజేస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ నగర కమిటీ పూర్తి మద్దతు తెలుపుతుందని పార్టీ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కోట గల్లీలోని ఎన్ఆర్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో చర్చ జరిగి అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించా యన్నారు. కానీ ఈ బిల్లు గవర్నర్ పెండింగ్ లో ఉంచారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత హైకోర్టు స్టే విధించడం బాధాకరమన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం మోకాలడ్డుతున్నదని ఆరోపించారు. 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. పాలక పార్టీలు ద్వంద వైఖరిని విడనాడాలని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు న్యాయమైన డిమాండ్ అని, కుట్రలు చేసి రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవడం సరికాదన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18న ఇచ్చిన రాష్ట్ర బందు పిలుపుకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ మద్దతిస్తుందని, బంద్ లో పాల్గొంటామని తెలియజేశారు. బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నగర నాయకులు వి. గోదావరి, కే. సంధ్యారాణి, బి. లింగం, టి. విటల్, డి. గంగాధర్ మహేందర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను రక్షించుకోవడానికి సిద్ధం కావాలి



టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి

ఏఐటీయూసీ ములుగు మండల మహాసభ గుంజ శ్రీనివాస్, పెద్ద కాసు వినోద్ అధ్యక్ష వర్గంగా, ములుగు జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించిన మహాసభలో పాల్గొన్న, ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్ మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం,కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండడానికి గాను, నాలుగు కోడ్స్ గా కుదించడం జరిగింది అన్నారు,అంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందో ప్రజలు,కార్మికులు,ఉద్యోగులు,ఆలోచన చేయవలసిన సమయం ఆసన్నమైంది అన్నారు, కనుక పై చట్టాలను రక్షించుకోవడానికి, కనీస వేతనాలు సాధించుకోవడం కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కార్మిక వర్గానికి సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని తీర్పు ఇచ్చినప్పటికీ, పాలకులు మాత్రం అమలు చేయడం లేదు అన్నారు, కనుక సుప్రీం కోర్టు, కేంద్ర ప్రభుత్వం పైన కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది, కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే బదులు వాటిని ప్రభుత్వ రంగంలో నిర్వహిస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుంది. అలాగే కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ విధానాలను విరమించుకొని ప్రతి ఒక్కరిని ప్రభుత్వ ఉద్యోగులుగానే గుర్తించాలని ప్రభుత్వం ద్వారా అనే నేరుగా వేతనాలు చెల్లించాలని స్కీం వర్కర్స్ అందరినీ రెగ్యులర్ చేయాలని కనీస వేతనాలు 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ సాధించుకోవడం కొరకు అన్ని వర్గాల ప్రజలు కార్మికులు ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జేఐటియుసి మండల అధ్యక్షులుగా పెద్దకాసు వినోద్ ప్రధాన కార్యదర్శిగా గుంజ శ్రీనివాస్ గారలతోపాటు 22 మందిని ఎదుర్కోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నరసయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షురాలు సామల రమ, సిపిఐ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య, ముత్యం కొమురయ్య, వీరన్న,శ్రవణ్,, కొత్తపెల్లి శ్రీనివాస్,అజిత, సంధ్య, లలిత, సంధ్య, సమత, గుండ్రెడ్డి శ్రీనివాస్, గుండె దీపిక,మల్రాజుల సమ్మయ్య,కమలక్క రమేష్,కుంకర స్వామి,కౌసల్య, శ్రీను, శిరీష, ప్రవీణ్,శ్రీకాంత్,జంపాల శ్రీనివాస్, ఎండి రంజాన్, నవ లోక,రజిత,లావుడే రాములు, కనక లక్ష్మి, ఆసరి లక్ష్మి, రాజకుమారి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి పోస్టల్ ప్రమాద భీమా రెన్యువల్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందికి కల్పించిన పోస్టల్ ఇన్స్యూరెన్స్ సౌకర్యాన్ని 2025-26 సంవత్సరానికి గాను జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఎంపీవో పర్వీన్ కైసర్ ఆదేశాల మేరకు నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యదర్శి బుద్దేచిరంజీవి సిబ్బందికి రెన్యువల్ చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామ పంచాయతీ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద భీమా ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం శుభ పరిణామంగా అభివర్ణించారు .గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి భహాటం ఫణిరాజు మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను పోస్టల్ ప్రమాద భీమా ఇన్స్యూరెన్స్ రెన్యువల్ సౌకర్యం కల్పించిన కలెక్టర్ దురిశెట్టి అనుదీప్,జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఎండిఓ శ్రీనివాస రావు, ఎంపీ ఓ పర్వీన్ కైసర్ కు ధన్యవాదాలు తెలిపారు. జనరల్ ఇన్స్యూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని ఇది గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబాలకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ తోటకూరి పుల్లారావు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ బాణోతు వంశి, దూస పాటి రిషి, గ్రామ పంచాయతీ దేశ బోయిన కొండలు, కంభం పద్మ,మంద రాజ్కు మార్,తురక వెంకటేశ్వర్లు, పడిశాల గోపి, బాషాసా హెబ్,పడిశాల యశోద,ఓర్సు పుష్ప,కంది మళ్ళ బుచ్చి బాబు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు కొండబాల



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం బస్వాపురం గ్రామానికి చెందిన అందే శ్రీనివాసరావు గంటమ్మ దంపతుల కూతురి ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్ని నూతన వధువు ను ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండబాల కోటేశ్వర రావు కన్నెబోయిన గోపి ,బందెల నాగార్జున, వెంకటేశ్వర్లు, కన్నెబోయిన సీతా రామయ్య, కుక్కల వెంకటేశ్వర్లు, కన్నెబోయిన పాండురంగా రావు, కుక్కల నాగేశ్వరరావు, అందే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్ 94వ జయంతి వేడుకలు..

### నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం..



టైమ్స్ ఆఫ్ వార్త,- కూకట్ పల్లి

శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా,విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా,రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి డాక్టర్ ఆవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్, కరీమ్, నజీర్, షౌకత్ అలీ మున్నా, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, గౌస్, యాజాజ్ తదితరులు పాల్గొన్నారు..

## రౌడీ షీటర్లకు చింతకాని పోలీస్ కౌన్సిలింగ్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల పరిధిలో పోలీస్ స్టేషన్ నందు నమోదైన రౌడీషీటర్లను సబ్ ఇన్స్పెక్టర్ వీరేంద్ర ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కు పిలిచి సత్ప్రవర్తనతో ఉంటూ ఎటు వంటి నేరాలు చేయకుండాఉండాలని, రాబోవ ్ఎలక్షన్లో కూడా సత్ప్రవర్తనతో ఉండాలని హెచ్చ రిస్తూ కౌన్సెలింగ్ చేయడం జరిగింది.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
16-10-2025
3

# రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం

**రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కాపాడటానికి చర్యలు చేపట్టాలి.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి.

మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో ని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా పెద్దగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. పెద్ద చెట్ల వలన లైటింగ్ కనిపించకుండా ఉంటుందన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్ ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల, వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన నాయకుడు పులగం సుబ్బు పుట్టినరోజు వేడుకలు...

**శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు...**



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ 5వ ఫేస్, జనసేన పార్టీ ఆఫీసు లొ జనసేన నాయకుడు పులగం సుబ్బు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బు తో కేక్ కట్ చేసి వారిని శాలువాతో సత్కరించి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, జీవించాలని, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## వ్యవసాయ యాంత్రీకరణకు దరఖాస్తు స్వీకరణ

**మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సోములపల్లి మానస .**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద చింతకాని మండలం కు గాను మాన్యువల్ స్ప్రేయర్లు230,పవర్ స్ప్రేయర్లు32,పవర్ టిల్లర్1, బ్రష్ కట్టర్ 2, పవర్ విడర్1 సబ్సిడీ మీద కేటాయించడం జరిగింది . దీనికి గాను ఈ నెల 24వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది చింతకాని మండల చింతకాని రైతువేదికలో అప్లికేషన్లు తీసుకోబడును. చిన్న సన్నకారు ఎస్సీ ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును అని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సోములపల్లి మానస తెలిపినారు. దీనికి కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్కు, రైతు యొక్క ఫోటో–2.

## “నిర్ణీత గడువు లోపు నిర్మాణాలను పూర్తి చేయాలి”

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**ఆర్.ఓ.బీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులు, డబుల్ బెడ్రూం పనుల పరిశీలన**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. మాధవనగర్ వద్ద కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) పనులతో పాటు ఖలీల్ వాడిలో నిర్మాణంలో ఉన్న వెజ్–నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు, అహ్మదీ బజార్ వద్ద ఖిల్లా రోడ్డును ఆనుకుని అధునాతన సదుపాయాలతో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయ భవనాన్ని, 80 క్వార్టర్స్, కలెక్టరేట్ పక్కన నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న పనుల గురించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పై అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష జరిపారు. ఆర్.ఓ.బీ పనులు మందకొడిగా సాగుతుండడాన్ని గమనించిన కలెక్టర్, ఆర్ అండ్ బీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే అప్రోచ్ రోడ్, సర్వీస్ రోడ్ల పనులు జరిపించాలని, ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయించాలని అన్నారు. ఈ రీతిన పనులు జరిపిస్తే ఎప్పటిలోగా పూర్తవుతాయని నిలదీశారు. ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్న ఈ ఆర్.ఓ.బీ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ వేగంగా పనులు జరిపించాలని ఆదేశించారు. నిర్దిష్ట గడువును అనుసరిస్తూ పనులు చేపట్టకపోతే, గుత్తేదారుకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. కాగా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులు అన్ని వసతులతో అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పనులు జరిపించాలన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన అహ్మదీబజార్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయానికి సంబంధించి న్యాయపరమైన అవాంతరాలను అధిగమిస్తూ, అర్హులైన వారికి నిబంధనలకు అనుగుణంగా దుకాణాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం పూర్తి చేసిన, భవన సముదాయం నిరుపయోగంగా ఉండడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా నాగారం 80 క్వార్టర్స్, న్యూ కలెక్టరేట్ కు ఆనుకుని నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ళను లబ్దిదారులకు కేటాయించేందుకు వీలుగా అవసరమైన మరమ్మతులు, పారిశుధ్య పనులు, నెంబరింగ్ వంటి పనులను తక్షణమే జరిపించాలని కలెక్టర్ ఆదేశించారు. పనులను ఏకకాలంలో కొనసాగేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సకాలంలో పనులు పూర్తి చేసినప్పుడే జిల్లా యంత్రాంగానికి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ డీ.ఈ నివర్తి, నిజామాబాద్ సౌత్ తహసిల్దార్ బాలరాజు ఉన్నారు.

## కోమాట్లగూడెంలో వేముల 12వ వర్థంతి కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం కోమాట్లగూడెం గ్రామంలో కామ్రేడ్ వేముల సుబ్బయ్య కి 12వ వర్థంతి కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో వేముల సుబ్బయ్య సిపిఐ పార్టీలో అనేక పోరాటాలు చేసి మత్స్యశాఖ సొసైటీ చైర్మన్గ గ్రామంలో నిరుపేదలకు పువ్వాడ నాగేశ్వరావు గారు ఎమ్మెల్యేగా ఉన్న టైంలో పేదలకు ఇల్లు ఇప్పించే దాంట్లో ముందు భాగం ఉండి పనిచేసిన సుబ్బయ్య మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ గ్రామంలో సర్పంచ్ గెలిపించి ఆయనకు అంకిత ఇవ్వాలని డిసెంబర్ 26న సిపిఐ పార్టీ 100 వసంతాల పండగ కార్యక్రమం ఖమ్మంలో జరుగుతుంది. ఈ గ్రామం నుంచి సిపిఐ పార్టీ కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులతో కలిసి బయలుదేరారని ఆయన ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గం సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సిపిఐ మండల నాయకులు వేముల జానికిరాములు ,గ్రామ శాఖ కార్యదర్శి అవులూరి రామిరెడ్డి, నాగభూషణం, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వివిధ పార్టీ నాయకులు బాబులరెడ్డి, రాయల శ్రీను, బత్తుల వెంకటేశ్వర్లు, అంకాలు రాయల, ఎర్ర శ్రీను వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో రోబోటిక్స్ ప్రాధాన్యత సంతరించుకుంది

**గిరిరాజ్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రంగరత్నం**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




నేటి ఆధునిక యుగంలో అన్ని రంగాల్లో రోబోటిక్స్ ప్రాధాన్యత సంతరించుకుందని గిరిరాజ్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రంగరత్నం అన్నారు. స్థానిక గిరిరాజ్ కళాశాల (స్వ), నిజామాబాద్ లోని భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోహం అకాడమీ హైదరాబాద్ వారి సౌజన్యంతో రోబోటిక్స్ పై ఒకరోజు కార్యశాల నిర్వహించారు. కార్యశాలను ప్రారంభిస్తూ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో రోబోటిక్స్ చాలా ప్రాధాన్యత సంతరించుకుందని, భవిష్యత్తులో దాదాపు మన అన్ని దైనందిన కార్యక్రమాలలో రోబోల వాడకం సర్వసాధారణమవుతుందని తెలిపారు. ఈ కార్యాశాలలో 70 మంది విద్యార్థులు శిక్షణ పొందగా అకాడమీ ప్రతినిధులు సందీప్, మల్లికార్జున్, రాజ వర్ధన్, అక్షయ ట్రైనర్లుగా వ్యవహరించారు. ఆర్డినో యూనో మైక్రో కంట్రోలర్ పై 21 రకాల ప్రయోగాలను విద్యార్థులకు నేర్పించామని కార్యశాల సమన్వయకర్త డాక్టర్ పి. రామకృష్ణ తెలియజేశారు. శిక్షణ పొందిన ఈ విద్యార్థులు నిజామాబాద్ పరిసరాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. పాఠశాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చే అభ్యర్థులకు తగిన పారితోషికం కూడా అందిస్తామని, భవిష్యత్తులో ఇతర ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేస్తామని సోహం అకాడమీ డైరెక్టర్ కొమరగిరి సహదేవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి భరత్ రాజ్, ఐ క్యు ఏ సి సమన్వయకర్త డాక్టర్ రాజేష్, గణిత విభాగాధిపతి జయప్రసాద్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కిరణ్ కుమార్ గౌడ్, అధ్యాపకులు పద్మ, రాములు, వాణి, ఆస్ర పాల్గొన్నారు.

## బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిపిఆర్, శిక్షణ అవగాహన కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిక్కనూర్‌లో సిపిఆర్ , శిక్షణఅవగాహన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ,దివ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని వయసుల వారికి గుండె ఆగిపోవడం వల్ల మరణాలు జరుగుతున్నాయని.. ఇలా ఆకస్మాత్తుగా జరిగే మరణాలను మనం కొంచెం జాగ్రత్తగా ఉంటే ఆపవచ్చని తెలుపుతూ అందరికీ గుండె ఆగిపోయిన వెంటనే చేయాల్సిన చికిత్స గురించి తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి అంబులెన్స్ వచ్చే సమయంలో పేషెంట్ ని ఒక చల్లని ప్రదేశంలో సమానమైన ఏరియాలో పడుకోబెట్టి ఛాతి మధ్య భాగంలో రెండు చేతులను ఒకదానితో ఒకటి కలిపి 30 సార్లు మెల్లిగా నొక్కుతూ తర్వాత నోటి నుండి శ్వాస అందించడం ద్వారా బతికే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్,హెచ్పి ప్రశాంత్, నర్సింగ్ ఆఫీసర్ కవిత, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకట రమణ,పాల్గొన్నారు.

## రైతులు దళారుల చేతిలో మోసపోవొద్దు

**రైతు పండించే ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**



టైమ్స్ అఫ్ వార్త,నాగారం అక్టోబర్ 15.

రైతు పండించే ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధమానుకోట గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించి రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ సీఈవో విజయకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య, పానుగంటి నరసింహ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి ,నాతి వీరమల్లు, కన్నెబోయిన వెంకట బిక్షం, యల్మాకంటి సోమయ్య, బండగోర్ల జనార్దన్, అశోక్ రెడ్డి, కరుణాకర్, బాలకృష్ణ , బిక్షం, నరేష్, సురేష్, రామ్మూర్తి ,ఐకెపి నిర్వాహకులు సరిత, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత మెదక్ జిల్లాగా తీర్చి దిద్దాలి

**గంజాయి సాగు చేస్తే రైతు బంధు, ఇతర ప్రభుత్వ పథకాలు నిలుపు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి

డ్రగ్స్ రహిత మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎస్ పి డి.వి శ్రీనివాస్ రావు,జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నిర్మూలించాలన్నారు. గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేక కమిటీలు వేయాలన్నారు. గంజాయి సాగు చేస్తే రైతు బంధు,ఇతర ప్రభుత్వ పథకాలు నిలుపు చేయాలన్నారు. రైతు వేదికల వద్ద గంజాయి సాగు చేస్తే జరిగే పరిణామాలను రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల ,కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో వివిధ కూడళ్ల వద్ద ,మెడికల్ షాప్ లు,పరిశ్రమల వద్ద తనిఖీలు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ డాబాలు వద్ద,వివిధ రాష్ట్రాల నుంచి పరిశ్రమలకు ఉపాధి కోసం వచ్చే వారిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు

**పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా**
**సరిహద్దులలో గట్టి నిఘా**
**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**
**ధాన్యం కొనుగోళ్ళపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు**




**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్**

ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 4.37 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, 12 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలలో ధాన్యం దిగుబడులు వస్తున్నందున ఇప్పటికే జిల్లాలో 274 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. గత సీజన్ లో 606 కేంద్రాలు ఉండగా, ఈసారి 676 కేంద్రాలను నెలకొల్పుతున్నామన్నారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. కాగా, జిల్లాకు 1582 అదనపు టార్పాలిన్లు కేటాయించాలని కలెక్టర్ కోరారు.

**కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలి.. మంత్రులు ఉత్తమ్, తుమ్మల**

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వర రావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుంచి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని వెంటవెంటనే ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని హితవు పలికారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుంచి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, డీసీఓ శ్రీనివాస్, డీటీఓ ఉమా మహేశ్వర్ రావు, మార్కెటింగ్ ఏ.డీ గంగవ్వ, తూనిక లు కొలతల శాఖ అధికారి సుజాత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**
**స్టేట్ బార్ కౌన్సిల్ అభ్యర్థి అల్లం నాగరాజు**



**ములుగు, అక్టోబర్ 15, టైమ్స్ ఆఫ్ వార్త :**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న రాష్ట్రా బార్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా ములుగు జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులను ఓటు అభ్యర్థించిన స్టేట్ బార్ కౌన్సిల్ అభ్యర్థి న్యాయవాది అల్లం నాగరాజు మొదటి ప్రధాన్యత ఓటు వేసి ఆశీర్వదించి గెలిపిస్తే న్యాయవాదుల సమస్యలపై నిబద్ధత తో నిజాయితీగా న్యాయవాదులందరిని కుటుంబ సభ్యులుగా కలుపుకొని సమస్యలు పరిష్కరిస్తానని న్యాయవాదులకు దక్కాల్సిన హక్కుల సాధనకై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ములుగు బార్ అసోసియేషన్ ప్రేసిడేంట్ న్యాయవాది వేణుగోపాల చారి, బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి.



**టైమ్స్ అఫ్ వార్త,నాగారం అక్టోబర్ 15.**

ప్రభుత్వం అందించే ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు రైతులు సద్వినియోగం చేసుకొని మూగ జీవాలను కాపాడుకోవాలి అని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి.శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామం ఉచిత గాలి కుంటు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర జ్వరం ఉంటుంది అని అన్నారు. ఎఫ్ ఎం డి వ్యాక్సిన్ను ప్రతి ఆరు నెలలకు ఒకసారి పశువులకు తప్పక వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు సహాయ సంచాలకులు బి. వెంకన్న తుంగతుర్తి సహాయ సంచారకులు డాక్టర్ బి.రవి ప్రసాద్ మండల పరిషత్ వైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి డాక్టర్ ఏ నరేష్ డాక్టర్ పి.మౌనిక ప్రియదర్శిని పసునూరు జేవివో వై నాగరాజు ఎల్ ఎస్ ఏ టి మురళి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం ట్రాక్టర్ బోల్తా...

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**



తుంగతుర్తి మండల కేంద్రంలో సంగెం గ్రామం వద్ద బుధవారం 60 క్వింటాల పిడిఎఫ్ బియ్యం తో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది. హమాలీలు పిడిఎఫ్ బియ్యం లోడ్ వేసుకుని వెంకెపల్లి లోని డీలర్ షాపునకు తీసుకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సంఘం వెంకీ పల్లి గ్రామాల మధ్యలో ప్రధాన రహదారి నుంచి వెళుతున్న సమయంలో అలుగు పోస్తున్న నీటి ప్రవానికి ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ట్రాక్టర్ చెప్పిన వివరాల ప్రకారం అక్కడ ఎక్కడ ఏ గుంట ఉన్నదో తెలవని పరిస్థితి ఉంది కాబట్టి రోడ్డు ఏ విధంగా ఉందో అని ముందే పసిగట్టి దించి ట్రాక్టర్ లో ఉన్న హమాలీలను దించి వెళ్లగా అక్కడ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడ్డట్లుగా తెలియజేశారు. ఎలాంటి నష్టం జరగలేదని తెలియజేశారు.

# 18న రాష్ట్ర బందుకు యంసిపిఐయు పార్టీ ములుగు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు

**టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి**




42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలుపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడం పైననిరసనగా ఈనెల 18వ తారీకు రాష్ట్రవ్యాప్త బందుకు ఎన్సిపిఐయు పార్టీ ములుగు జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు జిల్లా కార్యదర్శి ఈ సందర్భంగా ప్రకటించినారు. ఈరోజు ములుగు జిల్లా టౌన్‌లో జంగిలి సుధాకర్ నివాసంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటుచేసి ప్రకటించినారు. ఈ సమావేశానికి రాసరాజన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలుపై బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కు చిత్తశుద్ధి లేదని బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారని అన్నారు. బీసీ సంఘాలు ఐక్యంగా పోరాటాలు చేయాలని బీసీల యొక్క వర్గ చైతన్యం బలహీనతలను ఈ మూడు పార్టీలకు తెలిసినంత మరెవరి కి తెలియదు అన్నారు. వీరిని ఏ విధంగానైనా ప్రలోభాలు పెట్టి తమ యొక్క అగ్రవర్ణ ఆదిపత్య భూస్వామ్య బూర్జువ దళారి కార్పొరేట్ల కుట్రలు కుతంత్రాలతో ఇంతకాలం బీసీలకు అన్యాయం చేశాయని అన్నారు. ఎస్సీ ఎస్టీ బిసి లు మేమెంతో మాకు అంత వాటా కావాలని సమిష్టిగా పోరాటాలు చేయాలని డిమాడ్ చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కామ్రేడ్స్ రాస రాజన్న వేముల శ్రీనాథ్ కుమార్, స్వామి, అయితే సూరయ్య, విరాల కోటి, జక్కుల ఐలయ్య, జంగిల్ సుధాకర్, బోయిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి

**బీసీ జేఏసీ పిలుపు**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లాలో అక్టోబర్ 18న నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ, దేశంలో గత 70 సంవత్సరాల నుండి బీసీ హక్కుల కోసం పోరాటాలు జరుగుతున్న నేపథ్యంలో బిసి రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలకు ముందుకు పోవడం జరిగిందని తెలిపారు. దీనిని సహించని అగ్రవర్ణాలకు చెందిన రెడ్డి లు రాష్ట్ర హైకోర్టు ను ఆశ్రయించడంతో బీసీ రిజర్వేషన్లను నిలుపుదల చేస్తూ కోర్టు స్టే ఇవ్వడం జరిగిందన్నారు. ఈ స్టే ను నిరసిస్తూ బీసీ రాష్ట్ర జేఏసీ అక్టోబర్ 18న రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ బంద్ కు వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు, ఆటోలు, రవాణా, హోటళ్లు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి బందును విజయవంతం చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు సైతం ఈ బంద్ కు మద్దతు తెలపాలన్నారు. ఈకార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు వడ్డేపల్లి మనోహర్, నరేడ్ల శ్రీనివాస్, డాక్టర్ నీలకంతేశ్వర రావు, రాంశెట్టి నరేందర్, రామోజు కొండయ్య, కొండిల్ల శ్రీనివాస్, మార్త మారుతి, సంగెపు ఎల్లన్న, రాయబారపు కిరణ్, కట్కుకోజు రమణాచారి, ముంతోజు రమేష్, నామాని రాజేష్, గరిగే చేరాలు, వంశీ, సల్మాన్, అఖిల్ లు పాల్గొన్నారు.

# పైడాకులకే పట్టం ?

**విధేయతకే మంచి ఫలితం**
**మూడోసారి వరించనున్న డిసిసి పదవి ?**



**టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి**

ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి పైడాకుల అశోక్ కు దక్కనుంది ? విశ్వసనీయ సమా చారం.. మేరకు క్రమశిక్షణ విశ్వసనీయత, విదేయత కలిగి ఉన్న నాయకుడిగా పైడాకుల అశోక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో మంచి పేరుంది. దీనితో జిల్లా అధ్యక్ష పీఠం అతనికి దక్కనున్నట్లుగా తెలుస్తుంది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో పైడాకుల అశోక్ తన అనుచర గణంతో డిసిసి పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా ఇన్చార్జి, అబ్జర్వర్ కు జిల్లా అధ్యక్ష పీఠం కోసం జిల్లాలోని ఐదుగురు ముఖ్య నాయకులు పోటీ పడి దరఖాస్తు చేసుకున్నారు. మెజారిటీ సభ్యులు పైడాకుల అశోక్ కే తన మద్దతు ప్రకటించినట్లు సమాచారం. పోటీపడిన మిగతా నలుగురికి అతి తక్కువ మంది, వేళ్ళ మీద లెక్కపెట్టే విధంగా మద్దతు ప్రకటించినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పీఠంపై నెలకొన్న ఉత్కంఠత త్వరలో వీడనుంది. నవంబర్ మొదటి వారంలో పార్టీ అధిష్టానం ఎవరికి ఎక్కువ మెజారిటీ వస్తుందో పరిగణలోకి తీసుకుని వారికే జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టనున్నట్లు తెలుస్తుంది. నల్లెల కుమారస్వామి తరువాత.. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అహర్నిశలు పాటుపడి మంత్రి సీతక్కకు విధేయుడిగా ఉండి అనారోగ్యంతో మరణించిన అప్పటి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెల కుమారస్వామి తరువాత జిల్లా అధ్యక్షుడిగా పైడాకుల అశోక్ నియామకమయ్యారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క ఆదేశంతో ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో పైడాకుల అశోక్ ఎంతగానో కృషి చేశారని, జిల్లా అధ్యక్ష పదవి అతనికి ఇవ్వడమే న్యాయమని అతని అభిమానులు పేర్కొంటున్నారు. 2023 డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీతక్క గెలుపు కోసం కృషి చేసిన వారిలో పైడాకుల అశోక్ తో పాటు ప్రస్తుత గ్రంథాలయ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్, జిల్లా నాయకులు పల్లె జైపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, ప్రస్తుత ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి, జిల్లాలోని ఆయా మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాలు అహర్నిశలు పాటుపడ్డారు. ఈ నేపద్యంలో మొన్నటి వరకు జిల్లా అధ్యక్షుడిగా కొనసాగిన పైడాకుల అశోక్ చేసిన సేవలను గుర్తించి అతడికి మెజారిటీ సభ్యులు మద్దతు ప్రకటించినట్లు తెలుస్తుంది. మెజారిటీ వ్యక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని పార్టీ అధిష్టానం జిల్లా అధ్యక్ష పదవినీ అర్హులైన వారికే కట్టబెట్టనున్నట్లు సమాచారం.

# వరి ధాన్యం సేకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ఖరీఫ్ సీజన్ 2025-26 సంబంధించి వరి ధాన్యం సేకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌరసరఫరాలు, వ్యవసాయ, రవాణా, ఎఫ్సిఐ శాఖల కమిషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, మార్కెటింగ్, సహకార, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ, రవాణా, పోలీస్ శాఖల అధికారులతో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఖరీఫ్ 2025 - 26 సీజన్ వరి ధాన్యం కొనుగోలు కొరకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. వానాకాలంలో 66 లక్షల 80 వేల ఎకరాలలో ప్రతిపాదిత వరి సాగు జరిగిందని, దాదాపు 148 లక్షల మెట్రిక్ టన్నుల వంట దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 342 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలకు వెంటనే స్పందించాలని, రిజైండర్లు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా అన్ని శాఖల సహకారంతో వరి ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం జరుగుతుందని, కనీస మద్దతు ధర చెల్లించి రైతులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని, గన్ని సంచులు, టార్పాలిన్లు, రవాణా తదితర సౌకర్యాలు కల్పించాలని, పత్తి, మొక్కజొన్న, సోయా సాగు చేసిన రైతులకు కూడా కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల మేరకు దాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
16-10-2025


# మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**స్టేట్ బార్ కౌన్సిల్ అభ్యర్థి అల్లం నాగరాజు**

టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలో రానున్న రాష్ట్రా బార్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగాములుగు జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులను ఓటు అభ్యర్థించిన స్టేట్ బార్ కౌన్సిల్ అభ్యర్థి న్యాయవాది అల్లం నాగరాజు మొదటి ప్రధాన్యత ఓటు వేసి ఆశీర్వదించి గెలిపిస్తే న్యాయవాదుల సమస్యలపై నిబద్ధత తో నిజాయితీగా న్యాయవాదులందరిని కుటుంబ సభ్యులుగా కలుపుకొని సమస్యలు పరిష్కరిస్తానని న్యాయవాదులకు దక్కాల్సిన హక్కుల సాధనకై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ములుగు బార్ అసోసియేషన్ ప్రేసిడేంట్ న్యాయవాది వేణుగోపాల చారి, బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం బాల్యవివాహ లేని జిల్లాగా కావటానికి గాను దేవాలయాల్లో బాల్య వివాహాలు జరగకుండా నోటీస్ బోర్డు లను ఏర్పాటు చేయటకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తయారుచేసిన గోడ పత్రిక ను కలెక్టర్ రాహుల్ రాజ్ టి డబ్ల్యూ ఓ హేమ భార్గవి, తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఏ ఒక్క బాల్య వివాహాలు జరగకూడదని, అందుకోసం ప్రతి ఒక్కరూ చిత్త శుద్ధితో పని చేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ డైరెక్టర్ వంగరీ కైలాస్ , సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజు, సిబ్బంది యాదగిరి, సంజీవ్, నవనీత మొదలగు వారు పాల్గొన్నారు.

# చేయుత పథకం ద్వారా సామాజిక పింఛన్ల పై అవగాహన కల్గి ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి




చేయూత పథకం ద్వారా అందే సామాజిక పింఛన్ల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు ఎంసీఎస్ లు,పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, పోస్టల్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చేయూత పథకం ద్వారా అందే సామాజిక పింఛన్లు వృద్ధాప్య, వితంతు, వ్యాధిగ్రస్తుల, సామాజిక ఆర్థికంగా ,వెనుకబడిన వారికి ఇచ్చే పింఛన్ల పై గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఉన్న అధికారులందరి కీ అవగాహన కలిగి ఉండాలన్నారు. వివిధ పింఛన్ల గల అర్హతలు ఏమిటి, పింఛన్లకు గల నిబంధనలు ఏమిటి అనేది కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. ప్రతి సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమానికి అనేకమంది వివిధ రకాల పింఛన్ల కోసం కలెక్టర్ కార్యాలయం రావడం తరచూ మేము చూస్తున్నామని, వారిని గ్రామాల్లో ,మండల స్థాయిల్లో అవగాహన కల్పించి ,అర్హత గల వారిని అందరికి పింఛను వచ్చేలా కృషి చేయాలని అధికారులకు తెలిపారు. వివిధ పింఛన్లకు గల అర్హతలను వాటి విధివిధానాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, సెర్ప్ డైరెక్టర్ (పింఛన్లు) గోపాల్ రావు,డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఎంపీడీవోలు, ఎంసీఎస్ లు, పంచాయతీ కార్యదర్శులు ,బిల్ కలెక్టర్లు, పోస్టల్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూముల రీ సర్వేకు సహకరించండి

**మండల తహశీల్దార్ సతీష్ కుమార్**




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-. మండల పరిధిలో గల జాతీయ రహదారి 63లో భూములు కోల్పోయిన పలువురు రైతులకు సరైన న్యాయం జరగడం లేదని అభ్యర్థన మేరకు మరల సర్వే నిర్వహించడం జరుగుతుందని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో భూములు కోల్పోయిన వారు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చేసిన అభ్యర్థన మేరకు మరల ఈ సర్వేను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే నిర్వహణ కొరకు పలువురు బాధితులను మున్సిపల్ సిబ్బంది ఫోన్లో సంప్రదించాలని ప్రయత్నించి అప్పటికి వారి ఫోన్ నెంబర్లు కలవడం లేదన్నారు. కొంతమంది అందుబాటు లేక దూర ప్రాంతాలలో నివాసం ఉంటుందని తెలియవచ్చింది అన్నారు. భూములు కోల్పోయిన వారు తమకు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ పలు ఫిర్యాదులు వచ్చాయని, ఈ విషయాన్ని గమనించి జాతీయ రహదారి 63 కింద భూములు కోల్పోతున్న వారు తహశీల్దార్ కార్యాలయంలో వారం రోజుల లోపల సంబంధిత పత్రాలతో సంప్రదించాలని సూచించారు.

# చిన్నపిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలి

**ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష**

టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి




పోషణ మాసం సందర్భంగా ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలో ని రాంనగర్ తండా లో మరియు వెంకటాపూర్ సెక్టార్ లోని పోరుకల పల్లె అంగన్వాడీ సెంటర్లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించు కోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు ప్రాజెక్టు, సీడీపీఓ శిరీష హాజరై నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషణ మాసం లో జరుగుతున్న వివిధ కార్యక్రమాలగురుంచి అవగాహన కల్పిచడం జరిగింది మరియు గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు,చిన్న పిల్లలు ప్రోటీన్స్, విటమిన్ల లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. కిషోర బాలికలకు రక్త హీనత పై అవగాహన కల్పించి ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను సమృద్ధి గా తీసుకోవాలని తెలి పారు, స్త్రీల రుతుక్రమ పరిశు భ్రత పై అవగాహన కల్పి ంచారు. సరైన పోషక ఆహారము తీసుకోవడం స్థానికంగా లభించే ఆకుకూరలు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలు చిరుధాన్యాలతో చేసినటువంటి రాగి జావా మిల్లెట్స్ మిల్లెట్స్ తో చేసినటువంటి ఆహారము తీసుకోవాలన్నారు. రుతుక్రమ స మయంలో తగినంత విశ్రాంతి పోషకాహారము తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపెర్వైసర్లు టీ. అనంతలక్ష్మి, రమా దేవి, కళావతి పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ వెంకట్ రాజు అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ, బాలింతలు కిశోర బాలికలు పిల్లలు పాల్గొన్నారు.

# దామన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ చామల

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా బుధవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఎన్నో సామాజిక సేవలందించారని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేవారని కొనియాడారు. ఆయన చివరి శ్వాస వరకు ఎంతోమంది పేదలకు సేవ చేసి ఆదుకున్నారని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రామ్ రెడ్డి బ్రదర్స్ అంటే తెలియని వారు ఉండరని అన్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్నీ ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, అనురాధ కిషన్ రావు, యుగేందర్, ఝాన్సీ రెడ్డి, నవీన్ చారి, గుడిపాటి నరసయ్య, కొమ్ము జోహార్, గుండగాని మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై బూటు దాడిని ఖండిస్తూ నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి

ఆర్ఎంపిఐ ఎం సిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ఎన్సిపిఐయు పార్టీ ఆర్ఎంపిఐ పార్టీ లా కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా రాస్తారోకో దిష్టిబొమ్మ దగ్ధం చేయనైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ పాసిస్తూ మానువాదులముసుగులో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగంపై దాడులు చేపిస్తున్నారు. మోడీ అమిత్ షా కను సన్నలలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై పై సనాతనవాది ఆర్ఎస్ఎస్ మానువాది బోటు దాడి చేయడానికి దేశంలో దళిత ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు కారణమైన వారిపై మహిళలపై జరుగుతున్న దాడులు ఒరిస్సా రాష్ట్రంలో దళిత మహిళ సహజీవ దానం ఈ దాడులన్నీ పాసిస్తూ మతోన్వాద బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగంగా జరుగుతున్నాయని అన్నారు. దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు జీవించే హక్కు లేకుండా మోడీ అంశాలు కుట్రలు చేస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగంపై విశ్వాసం లేని మతోన్వాద బిజెపి ప్రభుత్వం ఈ ఈ దాడులకు ఉసిగొల్పుతూ భారత రాజ్యాంగాన్ని సెక్యులరిజాన్ని సమానాత్వాన్ని పౌర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా మోడీ అంశాలు దాడులను ఆపాలని ఎంసిపిఐయు ఆర్ఎంపిఐ పార్టీలు సైక్తంగా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జంగిల్ సుధాకర్, రాస రాజన్న, పార్టీ సభ్యులు అయితే సూరయ్య, మాతయ్య కుమారస్వామి, జక్కుల ఐలయ్య, మిరాల కోటి, బోయిన



సాంబయ్య, వేముల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ ప్రతినిధి

ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాల ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదివాసీలు ఆరాధ్యంగా కొలిచే సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం దండారి వేడుకలు బుదవారం ఆదిలాబాద్ భీంపూర్ మండలం భగవాన్పూర్, గుబిడి గ్రామాలలో ఘనంగా నిర్వహించరు. ఈ దండారి వేడుకల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆదివాసీలతో మమేకమై గుసడి నృత్యలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు సాంప్రదాయ డప్పు వాయిద్యాల నడుమ గుస్సాడి నృత్యాల ద్వార గౌరవ సాదరంగా ఆహ్వానాన్ని పలికారు. తదుపరి సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించి జిల్లా పోలీసు అధికారులతో కలిసి ఆదివాసీలు గ్రామ పెద్దలు యువత సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు ప్రపంచంలోనే అత్యంత విభిన్న సంస్కృతి కలిగిన సాంప్రదాయమని పేర్కొన్నారు. తన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటు ఉన్నత విద్యను అభ్యసించి భావితరాలకు తమ సాంప్రదాయాలను తెలియజేసే విధంగా అభివృద్ధిని సాధించాలని ఎస్పి సూచించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ విద్య, ఉపాధి వ్యవసాయం రంగాలలో ఉన్నత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకక్షించారు. ముఖ్యంగా యువతకు, పిల్లలకు చదువు పట్ల ప్రాధాన్యతను తెలియజేసి విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులు యువతను విద్యార్థులను ఉన్నత చదువుల అభ్యసించేల ప్రోత్సహించాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా పోలీసులతో కలిసి పోరాడాలని సూచించారు. ముఖ్యంగా ఎలాంటి వైద్య సమస్యలు ఉన్న వైద్య రంగాన్ని సంప్రదించాలని ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించి చికిత్సలను తీసుకోవాలని, ఎలాంటి బాబాలను మంత్రాలను తంత్రాలను నమ్మవద్దని సూచించారు. తదుపరి గ్రామ సమస్యలు తెలియజేసిన ప్రజలు వారికి సంబంధిత అధికారుల ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా పోలీసుల తరఫున 24 గంటలు ఇలాంటి అత్యవసర సమయంలోనైన అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ జి శ్రావణ్, భీంపూర్ ఎస్ఐ విక్రమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్




మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ పీ జె అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ , ఎన్ ఎస్ ఎస్ యూనిట్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అబ్దుల్ కలాం ను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అక్టోబర్ 15 ,1931 వ తేదీన రామేశ్వరంలో జన్మించారు. ప్రముఖ భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త మరియు రాజనీతిజ్ఞుడు 2002 నుండి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారు. భారతదేశ అంతరిక్ష క్షిపణీ కార్యక్రమాలకు ఆయన చేసిన ఘన నియమైన కృషికి ఆయన విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. ఆయనకు "భారతదేశ క్షిపణి మనిషి ప్రజల రాష్ట్రపతి అనే బిరుదులు లభించాయి. ప్రతి రంగంలోనూ సాంకేతికతను అభివృద్ధి చెందిన దేశంగా ప్రాజెక్టుల ద్వారా 2020 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యాన్ని ఆయన వహించారు. 2007లో తన పదవీకాలం పూర్తయిన తర్వాత కాలం తన విద్య ప్రజా ప్రయోజనాలను తిరిగి ప్రారంభించారు ఉపన్యాసాలు రచనల ద్వారా యువతలో నిబగ్నమై ఉన్నారు వారు అనేక పుస్తకాల రచించారు వాటిలో కొన్ని "ఆత్మకథ" "వింగ్ ఆఫ్ ఫైర్" ఇది చాలామంది భారతీయులను ఉత్తేజపరిచింది. జులై 27, 2015లో ఐఐఎం కళాశాలలో షిల్లాంగ్లో ఉపన్యాసం ఇస్తూ అబ్దుల్ కాలం మరణించారు . యువతకు స్ఫూర్తిదాయక చిహ్నంగా నిలిచారు జాతీయ అభివృద్ధికి, స్ఫూర్తిని అంకిత భావాన్ని కలిగి ఉన్న ఉన్నందుకు వారి వారసత్వం సైన్స్ విద్య జాతీయ పురోధికి ఆయన అంకితభావంతో తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది భారతదేశ క్షిపణి అణు కార్యక్రమాలతో ఆయన కీలకపాత్ర నుండి అధ్యక్ష పదవి వరకు మరణించేంతవరకు ఆయన జీవితం మనందరికీ ఆదర్శమని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు మాట్లాడుతూ కలాం గారికి 1981లో పద్మ భూషణ్ ణ్ 1990లో పద్మ విభూషణ్, 1997 లో భారతరత్న అత్యున్నత పౌర పురస్కారలను అందుకున్నారు. ఐక్యరాజ్యసమితి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా నిర్వహించుకోవాలని ప్రకటించింది. తమిళనాడు లో అనేక పురస్కారాలను అందిస్తున్నారు. వారి యొక్క జీవితం యువతరానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాట్లాడటం జరిగింది. ఎ. మోహన్, జి. జోనాతాన్ బాబు, ఎ. రాజేంద్ర కుమార్, పి.లక్ష్మీకాంతం, డి. పద్మావతి, రామకృష్ణ,యం. రమేష్, యస్. రాజేంద్ర, జి. ప్రీయ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ, యు డి సీ మదర్, అరుణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కలాం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అబ్దుల్ అజీజ్

**ప్రధానం చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మాజీ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మాజీ రాష్ట్రపతి, దేశ సైన్స్ పితామహుడు అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని ప్రముఖ తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ కలాం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో లీడ్ ఇండియా ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మాజీ ముఖ్యఅతిథిగా హాజరై, కలాం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అబ్దుల్ అజీజ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. జిల్లాలో రామకృష్ణాపూర్, మందమర్రి, మంచిర్యాల పట్టణాలలో గత 25 సంవత్సరాల నుండి విద్యారంగంలో అజీజ్ చేసిన సేవలను గుర్తించిన నిర్వాహకులు ఆయనను రాష్ట్ర అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ, గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, దీంతో తన బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అజీజ్ కు తవక్కల్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# "సామాజిక తెలంగాణ నినాదం కాదు.. మా విధానం"

- 25 నుంచి ఫిబ్రవరి 13వరకు తెలంగాణ జాగృతి జనంబాట యాత్ర
- ప్రజల వాయిస్ తెలుసుకునేందుకే ప్రజల్లోకి వెళ్తున్నాం
- జాగృతి జనంబాట పోస్టర్ ఆవిష్కరణలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

సామాజిక తెలంగాణ నినాదం కాదు... తమ విధానమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టతనిచ్చారు. ఈ నెల 25 నుంచి జాగృతి ఆధ్వర్యంలో జనం బాట కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని వారిచ్చే సలహాలు, సూచనల ఆధారంగా తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. బుధవారం హైదరాబాద్ లోని బంజారాహిల్స్ జాగృతి కార్యాలయంలో "జనం బాట" పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ నెల 25 న నిజామాబాద్ జిల్లా నుంచి "జనం బాట" యాత్ర మొదలవుతుందని చెప్పారు. దాదాపు నాలుగు నెలల పాటు వారానికి నాలుగు రోజులు ప్రతి జిల్లాల్లో రెండు రోజుల పాటు అన్ని వర్గాలతో చర్చలు జరుపుతామన్నారు. ప్రజలే గురువులని ఆమె అన్నారు. పెద్ద పెద్ద నాయకులను ఓడించినా సామాన్యులను అందలమెక్కించినా అది ప్రజలతోనే సాధ్యమని చెప్పారు. అలాంటి ప్రజల వద్దకే వెళ్లి తెలంగాణ వచ్చాక సాధించుకున్నదేమిటీ...? ఇంకా ఏం చేయాల్సి ఉందన్నది వారినే అడుగుతానని అన్నారు. తాను తెలంగాణ సోయి, కన్సర్న్ ను ఉన్న వ్యక్తినని తెలిపారు. అందుకే పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లడానని చెప్పారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మేలు జరగాలన్నదే తన బలమైన ఆకాంక్ష అని చెప్పారు. బీఆర్ఎస్ లో ఉండి కూడా తాను ఇదే విషయాన్ని చెప్పేదాన్ని అని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా సామాజిక తెలంగాణ సాధించేందుకే తాను జనం బాట పడుతున్నానని కవిత ఈ సందర్భంగా చెప్పారు. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత జనం బాట కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారంటూ మీడియాలో ఇష్టం వచ్చినట్టు వార్తలు ప్రసారం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఫోటో లేకుండా జనం బాట కార్యక్రమం జరుగబోతుందన్నది నిజమేనని, అయితే అది ఆయనను అగౌరవపరిచే చర్య ఎంతమాత్రం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుండా తెలంగాణ లేదని, ఆయన ఉద్యమ నాయకుడని చెప్పారు. అలాంటి వ్యక్తికి కూతురిగా పుట్టటం జన్మ జన్మలా అదృష్టమన్నారు. అయితే బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేశారని కవిత గుర్తు చేశారు. కేసీఆర్ ఒక పార్టీ అధ్యక్షునిగా ఉన్నారని, అలాంటప్పుడు ఆయన ఫోటోతో జనం బాట పట్టటం నైతికంగా కరెక్ట్ కాదని అన్నారు. నైతికంగా కరెక్ట్ కాదని తెలిసినప్పుడు అలాంటి పని తాను చేయనని కవిత వివరించారు. తెలంగాణ జాగృతి మొదలు పెట్టినప్పుడు కేవలం జయశంకర్ సార్ ఫోటో మాత్రమే పెట్టమని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే జాగృతిలో కేసీఆర్ ఫోటో పెట్టినట్లు చెప్పారు. జాగృతి, బీఆర్ఎస్ రెండు కేసీఆర్ కు రెండు కళ్ల మాదిరిగా ఉండేవని చెప్పారు. కేసీఆర్ అనే చెట్టు నీడలో ఉన్నన్ని రోజులు ఆ చెట్టును దుర్మార్గుల బారి నుంచి కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడినందుకే తనను కుట్ర చేసి పార్టీ నుంచి పంపిచారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నుంచి వైదొలిగిన తర్వాత చెట్టు పేరు చెప్పుకొని బతికే ఉద్దేశం తనకు లేదని తేల్చి చెప్పారు. తన దారి వేరైనప్పుడు ఆ దారిలో ధైర్యంగా వెళ్లాల్సి ఉంటుందన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత కూడా కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే బీఆర్ఎస్ సోషల్ మీడియానే ట్రోల్ చేస్తుందని కవిత అన్నారు. తన దారి తాను వెతుక్కుంటున్నానని ఆమె చెప్పారు.

జాతీయ పార్టీలు వైఫల్యం : తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు పూర్తిగా వైఫల్యం చెందాయని కవిత అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే ఆ పార్టీ ప్రతిపక్షాలనే తిడుతూ కూర్చుందని విమర్శించారు. రాష్ట్రం మొత్తం అనిశ్చితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో యూరియ నుంచి పట్టణాల్లో అనేకానేక సమస్యలు నెలకొన్నాయని చెప్పారు. రాష్ట్రం మొత్తాన్ని సమస్యలు పట్టి పీడుస్తున్నాయన్నారు. ఇక బీజేపీ అయిన ఆదుకుంటుందని అనుకుంటే వాళ్లు రాష్ట్రానికి మరింత అన్యాయం చేసున్నారన్నారు. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే 8 కొత్తలు కూడా రాష్ట్రానికి ఇవ్వలేదన్నారు. బీసీ రిజర్వేషన్లను గవర్నర్, రాష్ట్రపతి వద్ద అమలు చేయించాల్సింది పోయి ప్రజలనే బెదిరించే విధంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, వివిధ విభాగాలు, జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఉపసర్పంచ్ గంగుల రమేష్ మృతి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని మదుర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగుల రమేష్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాల మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి మాదుర్ గ్రామానికి చేరుకొని గంగుల.రమేష్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. గంగుల రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వీరితోపాటు తాజా మాజీ జెడ్పిటిసి మాధవి, మండల పార్టీ అధ్యక్షులు పట్లూరి. రాజు,మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నాకు ఒక్క అవకాశము ఇవ్వండి

## డీసీసీ అధ్యక్ష పదవికి బోరంచు శ్రీకాంత్ రెడ్డి దరఖాస్తు

టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షునిగా తనకు ఒక అవకాశము ఇవ్వలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కోరారు. డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియపై చేపట్టనున్న అభిప్రాయ సేకరణక కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నా ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక రాష్ట్ర జేవర్గి ఎమ్మెల్యే అజయ్ సింగ్ ను బోరంచు శ్రీకాంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి డీసీసీ అధ్యక్ష నియావకానికి సంబంధించిన దరఖాస్తును బుదవారం సమర్పించారు. ఒక రైతు బిడ్డగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింతగా పటిష్టం చేయడాని కృషిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా పనిచేస్తానని వెళ్ళడించారు .డిసిసి పదవి కట్టబెడితే చిన్న పెద్ద నాయకులు అనే తేడా లేకుండా అందరినీ కలుపుకుని అటు కేంద్రం ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపితం చేయడనికి తన వంతుగ పని చెయ్యడం జరుగుతుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ , పార్లమెంట్ నియోజకవర్గలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడుతానని ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి తేలిపారు. డీసీసీ అధ్యక్ష పదవికి కానిసం అయిదు సంవత్సరాల సినీయర్టీ నీ పరిగణంలోకి తిసుకుంటున్న నేపత్యంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డికి డీసీసీ అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఉన్నట్టు ఆ పార్టీ వర్గల ద్వార తెలుస్తుంది.లేని పక్షంలో గోక గణేష్ రెడ్డి,నరేష్ జాదవ్ పేర్లు కూడా పరిసిలనలో ఉన్నట్లు సమాచారం. మిగిత నాయకులు చాల మంది ఉన్నా కుడ వీరి థర్వతి స్థానంలో ఉన్నట్టు సమాచారం.

# నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,

టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా కేంద్రంలో 55 కోట్లతో కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను బుద వా రం జిల్లా కలెక్టర్ రాజర్షి షా అకాస్మికంగా పరిసిలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, పని తీరును పునః పరిశీలించారు. పలు విభాగాలను స్వయంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు మార్గదర్శకాలను సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమయానికి పనులు పూర్తి చేయాలనీ, నాణ్యతలో రాజీపడకుండా పనులు వేగంగా జరగాలన్నారు. హెలిప్యాడ్, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు.వచ్చే ఏడాది మార్చి లోగా పనులు పూర్తి చేయాలనీ ఆన్నారు.ఈ సందర్శనలో ఆర్ అండ్ బి ఈ ఈ నర్సయ్య, జిల్లా ప్రాజెక్ట్ ఇంజనీర్ లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బైక్ "ఢీ "ఇద్దరికి గాయాలు

టైమ్స్ అఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి




ఆటో, బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన నిజాంపేట మండలం నందిగామ గ్రామ శివారులో చోటుచేస్తుంది. రామయంపేట నుంచి వస్తున్న బైక్ ను ఆటో ఢీ కొన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న ఫారెస్ట్ అధికారి మహేష్, ఎంపీడీవో కార్యాలయ ఆపరేటర్ శ్రీనివాస్ గౌడ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు 108 అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బోధన్‌లో ఇంటర్ విద్యార్థి అదృశ్యం...

## తల్లిదండ్రులు మందలించడంతో ఇంట్లోంచి వెళ్లినట్లు అనుమానం...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి / రెంజల్



రెంజల్ మండలంలోని సాతాపూర్ గ్రామానికి చెందిన 17 సంవత్సరాల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి అకమత్ బేగ్ అదృశ్యమయ్యాడు. చదువు విషయంలో తల్లిదండ్రులు మందలించిన కారణంగా అతను ఇంట్లోంచి వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అకమత్ బేగ్ బోధన్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడని అయితే, సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదని తెలిపారు. ఉదయం పూట తల్లిదండ్రులు చదవడం లేదని అకమత్‌ను మందలించారని, అందుకే మనస్తాపంతో అతను ఇంటికి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. బాలుని తండ్రి కరామత్ అలీ బేగ్ రెంజల్ పోలీస్ స్టేషన్‌లో తన కొడుకు అదృశ్యంపై ఫిర్యాదు చేశారు. బాలుని తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు రెంజల్ ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. విద్యార్థి ఆచూకీ తెలిసిన వారు వెంటనే రెంజల్ పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు.

# 49 మద్యం దుకాణాలకు 276 దరఖాస్తులు

## దరఖాస్తులకు చివరి తేదీ 18.

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి.



మెదక్ జిల్లాలోని మొత్తం (49) మద్యం దుకాణాలకు గాను, అన్నింటికీ దరఖాస్తులు ఈ రోజు నాటికి 15.10.2025 వరకు వచ్చియని,ఈ రోజు వరకు మెదక్ జిల్లలో (276) వరకు దరఖాస్తులు అందాయన్నారు.దరఖాస్తులు తేది: 18.10.2025 సాయంత్రము స్వీకరించబడును. 5.00 గంటల వరకు దరఖాస్తుదారులు ముందుగానే వచ్చి దరఖాస్తులు వేయవలసిందిగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, జి. శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన తెలియచేసినారు.

# వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయలి

## ఎనిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో ఆర్అండ్‌బీ పరిధిలో జరుగుతున్న అన్ని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో ఆర్అండ్‌బీ విభాగాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, ప్రతి విభాగానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు త్వరగా వైద్య విద్యను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని వసతులు సిద్ధంగా ఉండాలని, పనులన్నీ నాణ్యవంతంగా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం 270 మంది విద్యార్థులకు వసతి కల్పించగల 154 గదుల బాలుర వసతి గృహం, అలాగే 362 మంది బాలికలకు వసతి కల్పించగల 200 గదుల బాలికల వసతి గృహం నిర్మాణంలో ఉన్నాయని అధికారులు వివరించారు. అదేవిధంగా గెస్ట్ హౌస్, ప్రిన్సిపల్, సూపరింటెండెంట్‌ల వసతి గృహాలు, ఇతర విభాగాల నిర్మాణాలు కూడా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. నిర్మాణ పనుల నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలని, అవసరమైన సదుపాయాలను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఇంచార్జి ఈఈ నర్సయ్య, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం, చిన్న మండవ, రామకృష్ణాపురం గ్రామాలలో పలువురు చిత్రపటాలకు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాలకమలరాజు .మొదటిగా చిన్న మండవ గ్రామపార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ లక్ష్మీనారాయణ తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరంరామకృష్ణాపురం పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి కార్ డ్రైవర్ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శిలలో సంబంధిత గ్రామాల పార్టి ముఖ్య నాయకులుకార్యకర్తలు హాజరైనారు.

# పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సిఎస్ రామకృష్ణా రావు.



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా ఇతర ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్లపై బుధవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశనం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కి కలెక్టరెట్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీ ఓ లు, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులు హాజరయ్యారు ఈ వీసీ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... వరి పంట వినియోగం తెలంగాణలో ఎక్కువగా ఉందని, ఖరీఫ్ ప్రొక్యూర్మెంట్ ఎక్కువగా ఉంటుందని అన్నారు.ఇందుకొరకు అధికారులు అప్రమత్తం గా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, రవాణా సమస్యలు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా... కేంద్రాల్లో గన్నీ, ప్యాడీ క్లీనర్లు, తేమ కొలిచే మిషన్లు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు తదితరాలు అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైతే పై అధికారులను గాని సంబంధిత మంత్రులను గాని సంప్రదించాలని సూచించారుగత రెండు పంటల కొనుగోలు కేంద్రాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదే తరహాలో ఇప్పుడు కూడా కొనుగోలు జరిగేలా చూడాలని కోరారు. మిల్లర్లు సమస్యలు సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఎంఎస్పీ, బోనస్ అందించడానికి సిద్ధంగా ఉందని, అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో ట్యాబ్ ఎంట్రీ జరిగేలా చూడాలని ఆదేశించారు. క్వాలిటీ ప్రకారం కొనుగోలు జరగాలని, ఎఫ్సిఐ లతో పాటుగా ప్రైవేట్ గోడౌన్ లను అవసరాన్ని బట్టి వినియోగించుకోవాలని సూచించారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, దేశంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని, ఇప్పటి వరకు పద్దతి ప్రకారం, ఎలాటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని, అదే విధంగా ఇప్పుడు కూడా సక్రమంగా ఏ రోజుకారోజు ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు చేయడంలో సమస్యలు లేకుండా అవసరాన్నిబట్టి ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవాలని, అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీసీ అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్డీవో లు, సివిల్ సప్లై,మార్కెటింగ్ తదితర శాఖ ల అధికారులతో సమీక్షించి... జిల్లాలో పూర్తి స్థాయి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలన్నారు.ప్రతీ కేంద్రంలో కనీస మౌలిక వసతులతో పాటు... సరిపడా గన్ని బ్యాగ్ లు, టార్పాలీన్, తేమ కొలిచే యంత్రాలు మొదలగునవన్నీ అందుబాటులో పెట్టుకోవాలన్నారు ఆర్డీ వో లు, తహసీల్దార్ లు, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ... సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 16-10-2025
7

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బీజేపీపై పోరాటం



**అక్టోబర్ 18న జిల్లా వ్యాప్తంగా నిరసన, ధర్నా కార్యక్రమాలు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కాకుండా అడ్డుకుంటున్న బిజెపి మోడీ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ, అక్టోబర్ 18న బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్ కు విజయవంతం చేసి, బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే విధంగా పోరాటం కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుకుంటున్న బిజెపికి తెలంగాణలో చేటు లేకుండా చేయాలని అప్పుడే సామాజికంగా వెనుకబడిన తరగతుల ప్రజలు చట్టబద్ధమైన సౌకర్యాలు పొందగలుగుతారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, గవర్నర్ కు రాష్ట్రపతికి, కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి పంపించి ఆరు నెలలు గడిచిన నేటికి బిల్లుకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. బిల్లులను తమ దగ్గరలో ఉంచుకొని నీచ రాజకీయాలు చేయడం రాజ్యాంగ పదవులు అనుభవిస్తున్న రాష్ట్రపతి, గవర్నర్లకు సరైనది కాదని, బిజెపి మోడీ ప్రభుత్వానికి అడుగులకు మడుగులోత్తే విధంగా వీరి వైఖరి ఉందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూల్లో రిజర్వేషన్ల అంశాన్ని చేర్చి చట్టబద్ధత కల్పించడానికి అవకాశాలు ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేయడం కోసమే చూస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో రాష్ట్రాలలో ఒక విధంగా ఇతర రాష్ట్రాలలో మరో విధంగా వ్యవహరిస్తుందని, బిజెపి నీచ రాజకీయాల మూలంగా రాష్ట్రంలో ఉన్న బీసీలు ఇంకా సామాజికంగా వెనుకబాటుతనంలోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపికి తగిన గుణపాఠం చెప్పే విధంగా కేంద్ర వైఖరిని ఎండగడుతూ పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అక్టోబర్ 18న బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ కేంద్ర ప్రభుత్వం మేడలు వంచే విధంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పైన పోరాటం చేయడం కోసం రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చిన పార్టీలను, సంఘాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం పైన పోరాటాలకు ముందుంటూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అక్టోబర్ 18న జిల్లా వ్యాప్తంగా నిరసన, ధర్నా కార్యక్రమాలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోడెంకి చందు, సిడం సమ్మక్క, బోగే నాగజ్యోతి, బండారి శ్రీనివాస్, బండారి రాజేశ్వరి, బోగే సత్యం, కొండపర్తి శంకర్ లు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు కొండబాల



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

చింతకాని మండలం బస్వాపురం గ్రామానికి చెందిన అందే శ్రీనివాసరావు గంటమ్మ దంపతుల కూతురి ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్ని నూతన వధువు ను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండబాల కోటేశ్వరరావు కన్నెబోయిన గోపి ,బందెల నాగార్జున, వెంకటేశ్వర్లు, కన్నెబోయిన సీతారామయ్య, కుక్కల వెంకటేశ్వర్లు, కన్నెబోయిన పాండురంగారావు ,కుక్కల నాగేశ్వరరావు ,అందే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



చింతకానిమండలంనాగలవంచగ్రామంఆలస్యంబసవయ్య ,మాజీ సర్పంచ్, నాగమణి, మనవడు కార్తీక్, పుట్టిన రోజువేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మనఅంబటివెంకటేశ్వరరావు ప్రెస్ క్లబ్అధ్యక్షులు జొన్నల గడ్డ మల్లేశ్వరి ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు అంబటి శాంతయ్య, వంకాయల పాటిలచ్చయ్య, వంకాయల పాటి సత్యనారాయణ, ఆలస్యం బసవయ్య, మునుకుంట్ల సుబ్బారావు, ఆలస్యంరవి, కొండగోపి, మద్దినేని వెంకటేశ్వర్లు, తోటకూరి వెంకటనరసయ్య, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి పోస్టల్ ప్రమాద భీమా రెన్యువల్

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందికి కల్పించిన పోస్టల్ ఇన్స్యూరెన్స్ సౌకర్యాన్ని 2025-26 సంవత్సరానికి గాను జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఎంపీవో పర్వీన్ కైసర్ ఆదేశాల మేరకు నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యదర్శి బుద్దేచిరంజీవి సిబ్బందికి రెన్యువల్ చేపించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామ పంచాయతీ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద భీమా ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం శుభ పరిణామంగా అభివర్ణించారు.గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి భహేటంఫణిరాజు మాట్లాడుతూ2025-26 సంవత్సరానికి గాను పోస్టల్ ప్రమాద భీమా ఇన్స్యూరెన్స్ రెన్యువల్ సౌకర్యం కల్పించిన కలెక్టర్ దురిశెట్టి అనుదీప్,జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఎండిఓ శ్రీనివాసరావు,ఎంపీ ఓ పర్వీన్ కైసర్ కు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా జనరల్ ఇన్స్యూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని ఇది గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబాలకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ తోటకూరిపుల్లారావు,అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ బాణోతు వంశి, దూసపాటిరిషి, గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయిన కొండలు, కంభంపద్మ, మందరాజ్కుమార్,తురకవెంకటేశ్వర్లు,పడిశాలగోపి,బాషాసాహెబ్,పడిశాలయశోద,ఓర్సుపుష్ప,కందిమళ్ళబుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయికబడ్డీ పోటీల్లో సత్తా చాటిన గార్లపాటి సుస్మిత

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



మండల స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలో శ్రీ గ్లోబల్ విద్యార్థినిలు సత్తా చాటారు .మండల పరిధిలోని రామకృష్ణాపురం సెయింట్ థెరిసా పాఠశాలలో బుదవారం వైభవంగా మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు ఈ క్రీడలను మండల విద్యాశాఖ అధికారి ఎస్ రామారావు జ్యోతిప్రజ్వలన చేశారు ఈ మండల స్థాయి క్రీడల్లో మండలంలోని ప్రభుత్వ , ప్రైవేటు, గురుకుల పాఠశాలలు సంబంధించిన విద్యార్థినిలు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. కబడ్డీ బాలికల పోటీలో అండర్ 17 బాలికలకు కబడ్డీ మొదటి బహుమతి శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినిలు గార్లపాటి సుస్మిత సారధ్యంలో కబడ్డీ పోటీల్లో విజయం పరంపర కొనసాగించి మొదటి బహుమతిని సాధించారు రెండో బహుమతి జడ్పీహెచ్ఎస్ లచ్చగూడెం,అదేవిధంగా అండర్ 14 బాలికల కబడ్డీ మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ పందిళ్ళపల్లి, రెండో బహుమతి శ్రీ గ్లోబల్ హైస్కూల్ . ఖో ఖో బాలికలు అండర్ 17 జడ్పీహెచ్ఎస్ కోదుమూరు కేజీబీవీ చింతకాని, అండర్ 14 బాలికలు జడ్పీహెచ్ఎస్ కోదుమూరు కేజీబీవీ చింతకాని, వాలీబాల్ విభాగంలో అండర్ 17 కేజీబీవీ చింతకాని, జడ్.పి.హెచ్.ఎస్ రామకృష్ణాపురం, అండర్ 14 కేజీబీవీ చింతకాని, జడ్.పి.హెచ్.ఎస్ కోదుమూరు సాధించడం జరిగింది. ఈ పోటీలకు కన్వీనర్ గా స్టీఫెన్ వ్యవహరించరు. క్రీడలకు ప్రిన్సిపల్ సంతోష్, మండల సెక్రెటరీ సిహెచ్ కృష్ణయ్య, పీడీలు పూనాటి వెంకటేశ్వర్లు, జి. సైదేశ్వరరావు, వి. కృష్ణారావు, జి. నాగేశ్వరరావు, జి. వెంకటేశ్వర్లు ,ఈశ్వరి ఎం, సుధాకర్ మండలంలోని వివిధ పీడీలు సహాయ సహకారాలు అందించారు. ఈ మండల స్థాయి పాఠశాల క్రీడల్లో రాణించినటువంటి శ్రీ గ్లోబల్ హై స్కూల్ లో సీనియర్ బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి అందుకున్న సుస్మిత జట్టును, బాలికల కబడ్డీ జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, పలువురు ప్రముఖులు , మేధావులు,ఉపాధ్యాయలు , ఉపాధ్యాయినీయులు తదితరులు అభినందించారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు దరఖాస్తులు స్వీకరణ

**మండల వ్యవసాయ అధికారి పి వినయ్ కుమార్**

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మండలం కు గాను మాన్యువల్ స్ప్రేయర్లు230, పవర్ స్ప్రేయర్లు32,పవర్ టిల్లర్1, బ్రష్ కట్టర్ 2, పవర్ వీడర్1 సబ్సిడీ మీద కేటాయించడం జరిగింది . దీనికి గాను ఈ నెల 24వ తేదీ వరకు బోనకల్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది చిన్న సన్నకారు ఎస్సీ ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును మండల వ్యవసాయ అధికారి పి వినయ్ కుమార్ తెలియజేశారు, దీనికికావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్కు, రైతు యొక్క ఫోటో-2.

## నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని గుడిపేట లో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో జిల్లాలోని పశువులకు టీకాలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇతర అధికారులతో కలిసి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల సంబంధిత గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు ప్రతి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించడం జరుగుతుందని, 4 నెలలు దాటిన ప్రతి పశువుకు ఈ టీకాలు అందించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశు సంరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, 2 లక్షల 42 వేల పశువులకు టీకాలు అందించడం జరుగుతుందన్నారు. ఇందు కొరకు జిల్లాలో 35 బృందాలతో 94 మంది పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు టీకాలను అందిస్తారని తెలిపారు. వ్యాధి కారణంగా పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందని, పునరుత్పత్తి, పని సామర్థ్యం తగ్గడంతో పాడి రైతులకు నష్టం జరుగుతుందని, దీనిని నివారించేందుకు ప్రతి పశువుకు టీకాలు అందించాలని సూచించారు. టీకాలు వేసిన ప్రతి పశువుకు గుర్తింపు చెవిపోగు వేసి వివరాలను భారత్ పశుధాన్ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. గ్రామ పెద్దలు, రైతులు తమ పశువులకు టీకాలు వేయించి, వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (16-10-2025)_times of varha main (13-2).qxd 10/16/2025 6:48 AM Page 8



# సింగరేణి బకాయిలపై ప్రభుత్వం, యాజమాన్యం స్పందించాలి

**ఎస్సీఈయు(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** సింగరేణికి రావాల్సిన బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం స్పందించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి1 గని పై నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో గెలిచిన సంఘాలు లాభాల ప్రకటన కార్యక్రమానికి హాజరై, చెక్కుల పంపిణీలో పాల్గొని, బయటికి వచ్చి నిరసన తెలియజేశామనడం హాస్యాస్ప దమన్నారు. సింగరేణికి రావాల్సిన 42వేల కోట్ల బకాయిలపై బయట ప్రకటనలకే పరిమితమవుతున్నారే తప్ప దొరికిన వేదిక మీద యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. గత సంవత్సరం కన్నా ఎక్కువ లాభాలు వచ్చాయని చెబుతున్న యాజమాన్యం ఒక శాతం వాటా పెంచిన సైతం ఇప్పటివరకు కార్మికులకు గత సంవత్సరం కన్నా తక్కువ లాభాలే పంపిణీ చేశారని ఈ విషయంలో కార్మికులు చాలా అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. అవకాశం దొరికిన స్ట్రక్చరల్ సమావేశంలోనూ దసరా సెలవు మార్పు చేయించలేక సమావేశాన్ని వాయిదా వేసి వచ్చి, కార్మిక సమస్యలను తీర్చాల్సిన వేదికను బహిష్కరించడం వలన సాధించింది ఏమిటనీ ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇచ్చినప్పుడు గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలు వేదికల మీద ఉంటున్న గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఇన్ వాల్యుడేషన్ అయిన డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వకుంటే మాత్రం సడిసప్పుడు చేయడం లేదని, మెడికల్ బోర్డు ఎత్తివేస్తున్నారని ప్రచారం జరుగుతున్న దానిపై గెలిచిన సంఘాలు మౌనం వీడటం లేదని విమర్శిస్తున్నారు. సమస్యలు పరిష్కరించకుంటే అన్ని సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తామన్న గుర్తింపు సంఘం నాయకులు ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు దాటిన సమస్యలు పరిష్కారం కానందున ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని పోరాటాలకు పిలుపునివ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సింగరేణి గురించి గొప్పలు చెప్పేటప్పుడు సంస్థకు రావలసిన బకాయిలపై చెప్పాలని దీనికి పూర్తి బాధ్యత కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు వహించాలని, లేదంటే భవిష్యత్తులో గత ప్రభుత్వ కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేల పరిస్థితిని గమనించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యుడు కస్తూరి చంద్రశేఖర్, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు వెంకట్ రెడ్డి, గోపాల్ సింగ్ రాథోడ్ లు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలి

**దీర్ఘకాలంగా పెండింగ్ లో కేసులు త్వరితగతిన పరిష్కరించాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. సెప్టెంబర్ నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపి ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు భవిష్యత్తులో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగినది, మొదలైన అంశాలపై పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఆయన అధికారులతో చర్చించడంతో పాటు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈసందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్, కేసుల పరిష్కార శాతం పెంచాలని, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు శాస్త్రీయ పద్ధతిని సైతం అనుసరిస్తూ, దర్యాప్తు చేపట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని,ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు నిందితులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా సూచించారు. అదేవిధంగా మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ తో పాటు ప్రజలతో మంచి సంబంధాలు పెరుగుతాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ విభాగం తో కలిసి పనిచేయాలని, ముఖ్యంగా ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరంగా చర్యలు తప్పవని, గంజాయి అక్రమ రవాణా, నిలువ, సరఫరా, సేవించడం వాటిపై, నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ అనేది ఒక పెద్ద సమస్యగా మారిందని, వాటిపైన శ్రద్ధ పెట్టాలన్నారు. సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు అవగాహన పరుస్తూ, పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన కలిగి ఉండి, నేరాల నివారణకు, దర్యాప్తుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సూచించారు గంజాయి నియంత్రణకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేయాలని, గంజాయి, డ్రగ్స్ వంటి నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా చట్టవిరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలిపెట్టేది, ఉపేక్షించలేదని స్పష్టం చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్యం ప్రదర్శిస్తే సహించేది లేదని, శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, బెల్లంపల్లి ఏసిపి ఏ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సీసీ పీఎస్ ఏసిపి రంగారెడ్డి, సిసిఎస్ ఏసిపి నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఏవో శ్రీనివాస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ లు పాల్గొన్నారు.

# ఐక్య రాజ్య సమితి ప్రతినిధులతో సమావేశమైన భారత ప్రతినిధుల బృందం

**పాల్గొన్న పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ఐక్యరాజ్యసమితి 80వ సర్వసభ్య సమావేశాల కోసం అమెరికా పర్యటనలో ఉన్న పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ బుధవారం న్యూయార్క్లోని ఐక్యరాజ్య సమితి పరిపాలనా, బడ్జెట్ ప్రశ్నలపై సలహా కమిటీ చైర్ పర్సన్ జూలియనా గాస్పర్ రుయాస్, ఐక్యరాజ్య సమితి అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఆర్థిక, బడ్జెట్, కంట్రోలర్ చంద్రమౌళి రామనాథన్ లతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఐక్యరాజ్యసమితి ఆర్థిక పరిస్థితి, ముఖ్యంగా శాంతి భద్రతా కార్యకలాపాల నిధులపై విస్తృత చర్చలు నిర్వహించారు. ఈసందర్భంగా భారత ప్రతినిధులు ప్రపంచ శాంతి పరిరక్షణలో భారతదేశం పోషిస్తున్న కీలక పాత్రను పునరుద్ఘాటిస్తూ, ఐక్యరాజ్యసమితి వ్యవస్థల్లో పారదర్శకత, బాధ్యత, సమర్థత వంటి అంశాలపై తమ సూచనలు అందించారు. ఈసందర్భంగా పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ లు మాట్లాడుతూ, అంతర్జాతీయ ఆర్థిక, పరిపాలనా వ్యవహారాల్లో భారతదేశ స్వరాన్ని మరింత బలంగా ప్రతిధ్వనింపజేసే దిశగా మరో ముఖ్యమైన అడుగు పడిందని అభిప్రాయపడ్డారు.

# జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి

**రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**





పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి పి మణిదీప్ జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 6, 10 న జమ్మూకాశ్మీర్ లోని శ్రీనగర్ నిర్వహించిన జాతీయ స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 19 ఫుట్ బాల్ ఎంపిక పోటీలలో మణిదీప్ పాల్గొని, సత్తా చాటాడని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి అండర్ 19 కబడ్డీ పోటీలకు సైతం మోడల్ కళాశాలకు చెందిన విద్యార్థిని శశిరేఖ ఎంపికైనట్లు తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో మెరుగైన ప్రదర్శన ఇచ్చిన క్రీడాకారులు మహబూబాబాద్ జిల్లాలో జరిగే పోటీల్లో ఉమ్మడి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఆదర్శ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు సైతం ప్రాముఖ్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి చిన్నక్క పాల్గొన్నారు.

# టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఇండ్ల స్థలాలు ఎవరికి అమ్మకూడదు

**టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి**

**కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవం తీర్మానం**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** జిల్లాలోని నస్పూర్ శివారు సర్వే నెంబర్ 42లో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సభ్యులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను సొసైటీ సభ్యులు ఎవరైనా ఇతరులు అమ్మడం కానీ, ఇతరులు వాటిని కొనడం కానీ చెయ్యరాదని టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి తెలిపారు. ఈమేరకు బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈసందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, హౌసింగ్ సొసైటీకి సంబంధంలేని ఇతరులు ఈ స్థలాలు మావే అని వేరే వ్యక్తులకు అమ్మినట్లయితే, సంఘం దృష్టికి వచ్చి రుజువైతే అమ్మిన వారి పైన కొన్న వారి పైన అలాగే టీఎన్జీవో సంఘం సభ్యులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా మోసపోయి ఈ ఇంటి స్థలాలు అమ్మిన, కొనుగోలు చేసిన హౌసింగ్ సొసైటీ సంఘానికి ఎలాంటి బాధ్యత వహించదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మహమ్మద్ హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు సైండ్ల మొండయ్య, సంయుక్త కార్యదర్శి భూముల రామ్మోహన్, కోశాధికారి దొరిశెట్టి రాజమౌళి,కార్యవర్గ సభ్యులు నాగుల గోపాల్,బేతు కళావతి, ఏవిఆర్డి ప్రసాద్,సయ్యద్ ఇంతియాజ్, సభ్యులు పాల్గొన్నారు.

# కేకే ఓసిపి స్టోర్స్‌లో దొంగతనానికి యత్నించిన దొంగలు

**పోలీసులకు అప్పగించిన సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి స్టోర్స్ లో మంగళవారం ముగ్గురు దొంగలు దొంగతనానికి యత్నించగా, గమనించిన సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, ఎంటిఎఫ్ టీం దొంగలను పట్టుకొని, పోలీసులకు అప్పగించారు. గురువారం రాత్రి ఓసిపి స్టోర్స్ దగ్గర దొంగతనానికి ముగ్గురు దొంగలు ప్రయత్నిస్తుండగా గమనించిన ఎంటిఎఫ్ సెక్యూరిటీ గార్డ్ పి సదానందం సంబంధిత అధికారులకు ఫోన్ లో తెలపడంతో ఎంటిఎఫ్ టీం అక్కడికి వెళ్లి స్టోర్స్, ఓసిపి యార్డ్ పరిసర ప్రాంతాల్లో వెతకగా, యార్డ్ లోపల దొంగతనానికి వచ్చిన ఇద్దరు దొంగలను పట్టుకున్న మరొక దొంగ పారిపోయాడు. అనంతరం ఇద్దరు దొంగలను ఏరియాలోని ఎస్ అండ్ పిసి కంట్రోల్ రూమ్ లో ఉంచి, బుధవారం వారిని పట్టణ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం కార్యాలయంలో బుధవారం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ సింగరేణి సెక్యూరిటీ సిబ్బందిని, ఎంటిఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఎస్ఎస్ఓ రవి, జూనియర్ ఇన్స్పెక్టర్ బరారి చంద్రమౌళి, ఇంటెలిజెన్స్ శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, పురుషోత్తం, సదానందం, గుండం రమణ, చిరుత రఘు లు పాల్గొన్నారు.

# బొమ్మలరామారం మండల కేంద్రంలో యాదాద్రి జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తో సంప్రదించి**

**బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు**

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి**

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం జిల్లా పరిధిలోని బొమ్మలరామారం మండల కేంద్రంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. పురాతన పశువుల వైద్యశాల పరిశీలించారు. అనంతరం గ్రామంలో కలిగిఉన్న పాత బస్టాండ్ నిశపంగా పరిశీలించారు, అంతేగాక పురాతన జూనియర్ కళాశాల బిల్డింగ్ పరిశీలించారు , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే వీళ్ళ ఐలయ్య తో సంప్రదించి కొత్త బస్టాండ్ నిర్మాణం పనులకు ప్రతిపాదనలు పంపిస్తా అన్నారు, మండల కేంద్రంలో స్థానికుల కోరిక మేరకు మురుగునీటి కాలువ పూర్తిగాలేక పోవడమే గాక గృహవాసాల మధ్యలో ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాణి కలెక్టర్ తో విన్నవించడంతో స్థానిక తహసీల్దార్ తో వెంటనే మాట్లాడి పరిష్కరించ లన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు 8,342 కేంద్రాలు

మొదటి పేజీ తరువాయి)..

శాఖాధికారులు సమన్వయం చేసుకుని పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేలా ముందుగానే రవాణా వసతి ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం తాలుకా వివరాలు నమోదు అయిన 48 గంటల్లో చెల్లింపులు జరిపేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని కోరారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్‌ను అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, నల్లగొండ జిల్లాలో 1,205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు మంత్రి వెల్లడించారు. కేంద్రాల వద్ద రైతులు నిరీక్షించకుండా చర్యలు చేపట్టడంతో పాటు కొనుగోలుకు సంబంధించిన అన్ని పరికరాలు సమకూర్చుకోవాలని ఆయన ఆదేశించారు. అధికారుల సమన్వయంతో గడిచిన ఎండాకాలం ధాన్యం కొనుగోళ్లలో మంచి ఫలితాలు సాధించారనీ, ఆ అనుభవాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

# కొండా సురేఖ వ్యవహార శైలిపై చర్చ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

హనుమకొండలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్య టించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాం తమ్మ ఇటీవల మరణించిన కారణంగా పిజిఆర్ గార్డెన్ లో నిర్వహించిన స్మారక కార్య క్రమానికి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి జిల్లా లోని ముఖ్య నాయకులు అందరూ హాజరు కాగా, కొండా సురేఖ మా త్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు.కొండా సురేఖ వ్యవహార శైలిపై చర్చ ఇప్పటికే తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ వ్యవహార శైలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తికర చర్చకు కారణ ంగా మారింది. నిన్న కొండా సురే ఖ ప్రైవేట్ ఓఎస్డి సుమంత్‌ను పదవి నుండి తొలగించిన ప్రభు త్వం ఆమెకు ఊహించని షాక్ ఇచ్చింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
16-10-2025


# భువనగిరి పట్టణం... కబ్జాల నగరం..

# డబ్బులు కొట్టు.. బిల్డింగ్ పర్మిషన్ పట్టు

## అక్రమ సెల్లార్ల వినియోగంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్?.. సెల్లార్ నిబంధనలు బలాదూర్

- ప్రజల ప్రాణాలు ముఖ్యం అంటున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ భాస్కర్ రావు
- మున్సిపల్ కమిషనర్ అధికారులు చట్టాల కాపలా దారుల అక్రమ భవన, సెల్లార్ల నిర్మాణాలకు భాగస్వాములా ?
- డబ్బులు ఇచ్చుకో.. డాక్యుమెంట్ల, అనుమతుల పరిశీలన లేకుండానే బిల్డింగ్ పర్మిషన్ తీసుకో?
- బిల్డింగ్ నిర్మాణాల సైట్ అనుమతులను పరిశీలించకుండనే అక్యుపెన్సీ సర్టిఫికెట్లను జారీ చేస్తున్న అధికారులు?
- ప్రజా భద్రతను బలిచేసే అసెస్మెంట్ చేసుకో.. ఇంటి నెంబర్ తీసుకో?
- అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తే తుతు మంత్రంగా నోటీసులు ఇచ్చుకో.. హెచ్ఎండిఏ టెన్టేటివ్యూ అనుమతులను సక్రమ అనుమతులుగా చేసుకో!
- పట్టణంలోని ప్రతి సెల్లార్లు జలమయం, మోటార్లతో నీళ్ల తొలగింపు భవిష్యత్తు లో కుంగిపోతే ప్రజాభద్రతకు జవాబు దారు ఎవరు?
- మున్సిపల్ రోడ్లపైనే వాహనాల పార్కింగ్‌లు.. వివిధ రకాల వ్యాపారాలు.
- పొంచి ఉన్న ప్రమాదాల ముప్పుతో ప్రయాణిస్తున్న పాదచారులు














(టైమ్స్ ఆఫ్ వార్త - జిల్లా ప్రతినిధి ఖాజా భాయి)

భువనగిరి నియోజకవర్గ ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావులు చారిత్రాత్మక భువనగిరి పట్టణాన్ని నగరానిగా తీర్చిదిద్దేందుకు ఇటీవల పట్టణంలోని రోడ్లన్నీ విస్తృతస్థాయిలో పర్యటించి చేస్తున్న ప్రయత్నాలకు భువనగిరి మున్సిపల్ అధికారులు ఆవిరి చేయడమే గాక వారి ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారు. ఏ పట్టణానికైనా, నగరానికైనా వన్నెతెచ్చేటివి రోడ్లు, భవన నిర్మాణాలు! వీటిని నిర్మాణాల కోసం ఉన్నతాధికారులు టెన్ టేటివ్ అనుమతులు ఇచ్చిన మున్సిపల్ చట్టాల ప్రకారము సెక్షన్ 174, 175 కింద తుది నిర్ణయాలు తీసుకునేది మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులే. బిల్డింగ్ నిర్మాణాల కోసం సమర్పించిన డాక్యుమెంట్లు చట్ట ప్రకారం పరిశీలించకుండానే, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ లేకుండా, అక్రమ సెల్లార్ల నిర్మాణాలకు అనుమతులను ఇవ్వడంతో ప్రధాన రహదారులన్నీ అక్రమణాలకు గురవడంతో ప్రజలు వారి ప్రాణాలను అరి చేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితులు ఉత్పన్నమౌతున్నాయనిప్రజా సంఘాలు ఆరేపిస్తున్నారు. మున్సిపల్ చట్టం 2019 మరియు తెలంగాణ రూల్స్ 2012 అనుసరించి సెక్షన్ 174, 175 క్రింద బిల్డింగ్ నిర్మాణాలకు ఫైనల్ గా మున్సిపల్ కమిషనర్ అనుమతులు ఇస్తుంటారు. చాలామంది గృహ నిర్మాణాలకు అనుమతులు తీసుకొని చట్ట విరుద్ధంగా సెల్లార్లను బేకరీలు, జనరల్ స్టోర్లో, కార్యాలయాలు, దుకాణాలను నిర్వహిస్తున్నారు. అయితే అధికారులు భారీ దృష్టికి అక్రమ సెల్లార్ల నిర్మాణంలో జరుగుతున్న వ్యాపార లావాదేవీల దుకాణాలకు కేట్ లైసెన్స్ లో మంజూరు చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపణలు వచ్చిన సెక్షన్ 180 కింద మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టకపోవటం విడ్డూరంగా ఉందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. అంతేగాక బిల్డింగ్ రూల్స్ 2012,రూల్ 13(6) నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన సెల్లార్ ఏ రూపంలో వినియోగించుకోవడం నేరం. మున్సి పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సెక్షన్ 180 కింద, ఏకాక ఫారం 12,లేదా ఫారం 13 బిల్డింగ్ రూల్స్ ప్రకారము ఆ భవనానికి విద్యుత్, నీటి సరఫరా చేసే అధికారం ఉన్నప్పటికీ ఎందుకు వినియోగించు కోలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేగాక బిల్డింగ్ రూల్స్ 2012, మరియు జి ఓ ఎం ఎస్ నెంబర్ 168 ఎం ఏ (యు డి) డిపార్ట్మెంట్ డేటెడ్.07-04-2012 అనుసరించి బిల్డింగ్ నిర్మాణం, రెసిడెన్షియల్, కమర్షియల్ అపార్ట్మెంట్ జోన్ లను పరిశీలించి నిర్మాణాల కోసం సమర్పించే డాక్యుమెంట్స్ లతోపాటు ఆ డాక్యుమెం ట్ల సెట్ చేసి, అందులో పేర్కొన్న సర్వే నెంబర్లు రెవెన్యూ రికార్డుల ప్రకారము నిషేధిత భూములా, పట్టా భూమిలా, అన్న విషయాలను టౌన్ ప్లానింగ్ అధికారులు నిశితంగా పరిశీలించి బిల్డింగ్ నిర్మాణాల కోసం సూచించిన స్థలాలను స్వయాన పరిశీలించిన అనంతరమే బిల్డింగ్ నిర్మాణ స్థలం సురక్షితమైనదా! లేదా మిక్సెడ్ యూస్ లో ఉందా! నిర్మాణ స్థలం యొక్క సాయిల్ టెస్ట్ నిర్ధారణ సర్టిఫికెట్ ఉందా!నిర్మాణం 15 ఫీట్లకు పైగా ఎత్తులో నిర్మించ తలపెట్టిన బిల్డింగ్‌కు తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్, ఫైర్ సర్వీసెస్ నుండి ధృవీకరణ అనుమతుల పత్రం ఉందా! మున్సిపల్ వాటర్ బోర్డ్ (డి హెచ్ ఈ డి) నుండి నీటి, డ్రైనేజ్ కనెక్షన్ కోసం అనుమతులు ఉన్నాయా, నిర్మాణ బిల్డింగ్ కు విద్యుత్ శాఖ అనుమతులు ఉన్నాయా, రోడ్డు వెడల్పు, సెట్ బ్యాక్, బిల్డింగ్ నిర్ధారణ నిర్మాణ దశలో రూల్ 21 కింద మున్సిపల్ కమిషనర్ నిర్మిస్తున్న ప్రతి ఫ్లోర్ కు తనిఖీ చేసి అక్యూపెన్సీ జారీ చేయాల్సి ఉంటుంది.అంతేగాక ఫైర్ సర్వీసెస్ చట్టం 1999, బిల్డింగ్ నిర్మించే యజమాని ఫైర్ సేఫ్టీ కంప్లైంట్స్ సర్టిఫికెట్ మున్సిపల్ అధికా రులకు సమర్పించాల్సిం టుంది. ఈ నేపథ్యంలో భవన నిర్మాణం సురక్షితం గురించి సమర్పిం చిన పత్రాలను అధికారులు పరిశీలించిన అనంతరం బిల్డింగ్ నిర్మించ తలపెట్టిన అతను టిఎస్- బి పాస్ పోర్టల్ ద్వారా సమర్పించిన పత్రాలను సంబంధిత అధికారులు పరిశీలించిన హెచ్ఎండిఏ అనకొండ అధికారులు చూసి చూడనట్లు అమ్యా మ్యాల ఫలితంగా టెన్ టేట్యూ అనుమతిస్తూ ఫైనల్ అనుమతులు మంజూరు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు పంపిస్తుంటారు. వారి తూ తూ మంత్రపు పరిశీలనలను టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ నిశితంగా పరిశీలించిన అనంతరమే, ఫైనల్ అనుమతులను మంజూరు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు అనుమతులు పొందిన అతను నిర్మాణాలను చేపట్టాల్సి ఉంటుందని మున్సిపల్ చట్టాలు రూల్స్ స్పష్టం చేస్తున్నాయి. కానీ డబ్బులే పరమార్థంగా భావించే అధికారులు మున్సిపల్ అనుమతుల ప్రక్రియను అభాసు పాలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.అంతేగాక బిల్డింగ్ నిర్మాణం చేపట్టిన యజమాని, పొందిన అనుమతుల డాక్యుమెంట్లను, సంబంధించిన పత్రాలను, అసెస్మెంట్ చేసేందుకు మున్సిపల్ రెవెన్యూ అధికారికి మున్సిపల్ కమిషనర్ ద్వారా అందజేయాల్సి ఉంటుంది.ఈ దశలోనైనా సంబం ధిత అధికారులు నిశితంగా పరిశీలించి మున్సిపల్ చట్టం, తెలంగాణ రూల్స్ ప్రకారము నిర్మాణాలు చేపట్టాడా!, లేక వుల్లంగించి నిర్మాణాలు చేపట్టి, అనుమతులేని సెల్లార్ నిర్మాణాలు చేపట్టాడ!! అట్టి పావన రెసిడెన్షియల్ యూజ్ లో ఉందా, కమర్షియల్ యూజ్ లో ఉన్నదా అన్న విషయాలను నిషితంగా పరిశీలించి మున్సిపల్ కమిషనర్ దృష్టికి మున్సిపల్ రెవెన్యూ అధికారులు తీసుకపోవాల్సి ఉంటుంది. వారు కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు చూసుకొని వాటిని తమకి ఎందుకు అంటూ, తూత్తు మంత్రంగా డాక్యుమెంట్ల పరిశీలన చేసి ఇంటి నెంబర్లు కేటాయించడం వంటి తంతు కొనసాగుతుందని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. అంతేగాక మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకునేందుకు ట్రేడ్ లైసెన్సుల కోసం తలఖీలు నిర్వహిస్తున్న మున్సిపల్ బృందాలు అందినంత అందుకని ఉన్నతాధికారులకు నివేదికలు ఇస్తున్నారు తప్ప వాస్తవ పరిస్థితులను సంబంధిత అధికారులకు గానీ మున్సిపల్ కమిషనర్ గా అందియకపోవడంతో అందరూ కలిసి తమకేం పట్టిందన్న చందాన వ్యవహరిస్తున్నట్లు పట్టిన ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాక ప్రధాన రోడ్లలో ఉన్న సెల్లార్లలు గత కొన్ని నెలలుగా నీటితో నిండి జలమయం అయి ఉన్నాయి, కొందరు మోటార్లు పెట్టి నీళ్లను బయటికి తోడేస్తున్నారు, ఈ సరళలపై నిర్మించబడ్డ భవనాలు, ముఖ్యంగా లాడ్జింగ్ లో కలిగిన హోటల్స్, రిలయన్స్ షాపింగ్ మాల్, మెన్స్ క్లబ్, వీరభద్ర షాపింగ్ మాల్, ఎస్ వి హోటల్,లింగం హోటల్ ముందున్న సెల్లర్లలో ఏ మేరకు నీళ్లలో తెలియాడుతున్నాయో తెలియని కళ్ళు ఉన్న కాబోదలు మున్సిపల్ అధికారులని, నీళ్లలో మునిగిన భవన నిర్మాణాలు లూస్ సాయిల్ కారణంగా భూమిలో కుంగిపోతే భవిష్యత్తులో జరిగే ప్రాణ నష్టానికి ఎవరు బాధ్యులని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేగాక జగదేవ్ పూర్ చౌరస్తాలో వక్ఫ్ బోర్డు భూమి లో నిర్మించబడ్డ అక్రమ భవనం నిర్మించి బిల్డింగ్ నెంబర్ లేకుండా కొన్ని నెలల నుండి కామర్స్యల్ కార్యకలాపాలు, సెల్లర్లలో దుకాణాలు నిర్వహించ బడుతున్నాయంటూ పత్రికలో వచ్చిన వార్త కథనాలపై భువనగిరి చరిత్రలో ప్ర ప్రథమంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు హుటాహుటిన మున్సిపల్ అధికారులతో తనిఖీ చేసి అక్రమంగా నిర్వహించబడుతున్న సెల్లార్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసి పక్షం రోజులు గడిచి పోయినప్పటికి నోటీసులు ఇచ్చాం,.. వేచి చూస్తున్నాం, అనంతరం చేతులు దులుపుకుంటాం.. అన్న చందాన మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టుతున్నారు. ఇప్పటికైనా భువనగిరి శాసన సభ్యులు కులం అనిల్ కుమార్ రెడ్డి ఆశయాలు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు అలసత్వం వీడి అక్రమ నిర్మాణాలు, అక్రమ సెల్లార్ల నిర్మాణాలు, అందులో కొనసాగుతున్న వ్యాపారాలను నిరోధించకపోతే, భువనగిరి పట్టణాన్ని నగరంగా చేసే ప్రయత్నం చరిత్రలో ప్రయత్నంగానే మిగిలిపోనున్నదని ప్రజలు భావిస్తున్నారు. అంతేకాక గతంలో రిలయన్స్ కాంప్లెక్స్ షాపింగ్ మాల్ పై పత్రికలలో ఆరోపణలు వస్తే అప్పటి మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు సీల్ చేసి,యూస్ లో కెపాసిటీ కనుగుణంగా 25లక్షల రూపాయల టాక్స్ వసూలు చేసి, చేతులు దులుపుకున్నారు తప్ప, సంబంధిత నిర్మాణ దస్తావేజులను పరిశీలించి, ఆ భవన నిర్మాణం చట్ట ప్రకారం జరిగిందా, అట్టి రిలయన్స్ షాపింగ్ మాల్ డాక్యుమెంట్లు, లింక్ డాక్యుమెంట్లు ఉన్నాయా? ఎప్పుడు ఈ భవనం భూమిలో కుంగిపోనున్నదో, సంబంధిత అధికారులతో తనిఖీలు నిర్వహించి సాయిల్ టెస్ట్, సర్టిఫికెట్లు, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు తెపి%శీ%చ్చుకోక, తు తు మంత్రంగా ఇన్స్పెక్షన్ చేసి అప్పటి పాలకవర్గం వారితో కుమ్ముక్కై చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు అప్పట్లో భువనగిరి పట్టణంలో చక్కర్లు కొట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా బాధ్యత కలిగిన మున్సిపల్ అధికారులు బాధ్యతతో వ్యవహరిస్తూ ఎమ్మెల్యే ఆలోచన కనుగుణంగా విధులు నిర్వహించాలని పటణ ప్రజలు కోరుతున్నారు..




## గత 3 సంవత్సరాల గనులు, క్వారీలు, ఖనిజ విలువల ఖనిజాదాయం వివరాలను సమర్పించాలి

### జిల్లా సర్వే నివేదిక సంకలన కమిటీ సభ్యులకు యాదాద్రి జిల్లా కలెక్టర్ సూచనలు

టైమ్స్ ఆఫ్ వార్త -యాదాద్రి జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా గనులు, క్వారీల యజమానులు వారి వద్ద కలిగి ఉన్న ఖనిజాదాయం వివరాలతో పాటు నిలువల వివరాలను జిల్లా కనులు భూగర్భ శాఖ అధికారులకు సమర్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. పర్యావరణ అనుమతులను మంజూరు చేయడానికి రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయన సంస్థ (సియా)కి అత్యంతావశ్యకమైన జిల్లా సర్వే నివేదికసంకలన కమిటీ సమావేశం జిల్లాకలెక్టర్ హనుమంతరావు అధ్యక్షతన బుధవారంన కలెక్టరేట్లో నిర్వహిం చబడింది. ఈ సందర్భంగా జిల్లా సర్వే నివేదిక సంకలన కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సంబంధిత శాఖలు నిర్దేశిత సమాచారాన్ని సవివరంగా సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు సంబంధించిన సాధారణ సమాచారం, భూ వినియోగం వివరాలను - రెవెన్యూ శాఖ : జిల్లాలోనిగనులు-క్వారీలు, ఖనిజ నిలువలు, గడిచిన మూడేళ్ల ఖనిజాదాయం వివరాలనుగనులు భూగర్భ శాఖకు అందించాల్సిందిగా కనులు, క్వారీల యజమానులకు ఆదేశించారు. జిల్లాలోని ఇసుక వనరులు, ఇసుక రవాణాకుసంబంధించిన సమాచారాన్ని తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులు తెలపాలని, అంతేగాక ఇసుక లభ్యతనుభూగర్భ జలశాఖ, అడవులు, పర్యావరణ సున్నిత ప్రాంతాల వివరాలు సత్తరమే అందించాలని కలెక్టర్ ఆదేశించారు.అటవీ శాఖ కు సంబంధించి నదులు, వాగులు, ప్రవాహాలు, వాటి వర్గీకరణ,పూడిక తీత ప్రాంతాల వివరాలను - నీటి పారుదల శాఖ అందజేయాలని, అదేవిధంగా బంజారా లలోజార జనాభా లెక్కలు,ఇతర గణాంకాలను - ప్రణాళిక శాఖలు సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు డా జి.విజయకుమార్ మాట్లాడు తూ జిల్లా సర్వే నివేదిక రూపకల్పన ఉద్దేశ్యాన్ని, ఆవశ్యకతను, వివ రించారు. ఈ నివేదిక రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయనానికి రిఫరెన్స్ మాన్యువల్ గా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,తో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికార లతో పాటు ఇతరు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## చెరువుల పరిరక్షణే "హైడ్రా" లక్ష్యంగా...

### ● "హైడ్రా" .. రూ.139 కోట్ల భూమికి విముక్తి !

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటు చేసిన హైడ్రా టీమ్ విజయవంతంగా పని చేస్తోంది. అక్రమ నిర్మాణా లు, ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తూ హైడ్రా దూసుకుపోతోంది. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని.. ఫీల్డ్‌లోకి దిగి తక్షణ చర్యలు చేపడుతోంది. ఎక్కడ సమస్య ఉందో అక్కడే ప్రత్యక్షమై, యాక్షన్ మొదలు పెడుతూ ఆక్రమణలకు గురైన భూములకు విముక్తి కలిగిస్తోంది.

రాజేంద్రనగర్‌లో భారీ ఆపరేషన్.. హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ పరిధిలోని బద్వేల్, ఉప్పరపల్లి గ్రామాల్లో హైడ్రా బృందం పెద్ద ఎత్తున ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టింది. జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2 ప్రాంతాల్లో కబ్జాకు గురైన నాలుగు పార్కులకు విముక్తి కల్పించింది. ఈ ఆపరేషన్‌లో సుమారు 19,878 గజాల భూమి ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ రూ.139 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

హుడా అప్రూవల్ పేరుతో మోసం..

కాగా దాదాపు 120 ఎకరాల పరిధిలో ఏర్పాటైన ఈ లేఔట్‌లో కొంతమంది రియల్టర్లు హుడా అప్రూవల్ పేరుతో ప్లాట్లు విక్రయిస్తూ.. పార్కులను కూడా కబ్జా చేశారని సమాచారం. ఈ మేరకు స్థానికులు హైడ్రా హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి కబ్జాలు జరిగినట్లు నిర్ధారించారు. ఈ క్రమంలోనే హైడ్రా బృందం ఈరోజు ( అక్టోబర్ 15, 2025 ) తెల్లవారుజామున భారీ సిబ్బంది, యంత్రాలతో రంగంలోకి దిగింది. ఆక్రమణదారులు నిర్మించిన ప్రహరీలు, షెడ్లు, రూమ్‌లను కూల్చివేసి.. పార్కులకు విముక్తి కల్పించారు. అనంతరం ఆ భూముల చుట్టూ ఫెన్సింగ్ పనులు ప్రారంభించి.. భవిష్యత్తులో మరోసారి ఎవరూ కబ్జా చేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇక హైడ్రా చర్యల పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999